గగన్‌యాన్ మిషన్ ప్రక్రియలో...కీలక పరీక్ష విజయవంతం

సూళ్ళూరుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో గగన్ యాన్ మిషన్ ప్రక్రియలో కీలక పరీక్ష విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం ఈ పరీక్షలో సుమారు 5.7 టన్నుల బరువు గల ఒక నమూనా క్రూ మాడ్యూల్‌ను, భారత వైమానిక దళానికి చెందిన చినూక్ హెలికాప్టర్ ద్వారా సుమారు 3 కిలో మీటర్ల ఎత్తుకు తీసుకువెళ్లి, శ్రీహరికోట తీరానికి సమీపంలో సముద్రంలోని నిర్దేశిత డ్రాప్ జోన్‌లో జారవిడిచారు. క్రూ మాడ్యూల్ కిందకు దిగుతున్నప్పుడు, సురక్షితంగా తాకడం కోసం దాని వేగాన్ని క్రమంగా తగ్గిస్తూ, నాలుగు రకాలకు చెందిన పది పారాచూట్లను ఒక కచ్చితమైన క్రమంలో విప్పారు. అనంతరం, భారత నౌకాదళం సమన్వయంతో ఆ నమూనా క్రూ మాడ్యూల్‌ను విజయవంతంగా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఐఏడిటి - 02 పరీక్ష, క్రూ మాడ్యూల్‌లోని పారాచూట్ ఆధారిత వేగ తగ్గింపు వ్యవస్థలను ధృవీకరించింది. భారత





వైమానిక దళం, భారత నౌకాదళం, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థల చురుకైన మద్దతు, భాగస్వామ్యంతో జరిగిన ఈ పరీక్ష, గగన్‌యాన్ జి1 మిషన్ సన్నద్ధత దిశగా మరో కీలక ముందడుగును సూచిస్తుంది.

కమ్యూనిటీ హెల్త్ క్లినిక్‌కు సద్వినియోగం చేసుకోండి

- జిల్లా కలెక్టరు సుమిత్‌కుమార్

కమ్యూనిటీ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టరు, తదితరులు

చిత్తూరురూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: చిత్తూరునగరపాలక ప్రజలు కమ్యూనిటీ హెల్త్ క్లినిక్ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ కోరారు. శుక్రవారం పట్టణ పరిధిలోని మిట్టూరు నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వెల్లూరు సిఎంసి చిత్తూరు క్యాంపస్ సంయుక్త భాగస్వామ్యంతో నిర్మించిన కమ్యూనిటీ క్లినిక్‌ను ప్రారంభించారు. వైద్య రంగంలో వున్న అనేక సవాళ్లను అధిగమించి ప్రజలందరికీ సమానంగా అందుబాటులో వుండే ఆరోగ్యసేవలు అందించాలంటే ప్రభుత్వం, వైద్యనిపుణుల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ఈ దిశగా ఇది తొలి అడుగు అని తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశం గ్రామస్థాయి, వార్డుస్థాయి హెల్త్ క్లినిక్‌లు అందుబాటు ధరలో నాణ్యమైన ఆరోగ్యసేవలు అందించగలిగితే జిల్లాస్థాయి ఆసుపత్రులు, ఇతర ప్రాంతీయ ఆసుపత్రులపై భారం తగ్గుతుందన్నారు. ఈ ప్రభుత్వ, సిఎంసి భాగస్వామ్యంతో అవసరమైన మందులు అందుబాటులో వుంచుతూ ఇక్కడ ఒక క్లినిక్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ భాగస్వామ్యం మూడునెలల క్రితం ప్రారంభమై ప్రస్తుతం క్లినిక్‌లో కొంత పునరుద్ధరణ పనులు కూడా పూర్తిచేసి అధికారికంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఇకపై వార్డు స్థాయిలో ఆరోగ్య సదుపాయాలు మరింత మెరుగుపడేందుకు మున్సిపల్ కమీషనరు, హెల్త్ ఆఫీసరు తరచు ఈ కేంద్రాన్ని పరిశీలిస్తూ ఎలాంటి సమస్యలు వున్నా వెంటనే పరిష్కరించాలని సూచించారు. అనంతరం సిఎంసి వెల్లూరు డైరెక్టరు డా. బిజూ జార్జ్ మాట్లాడుతూ ఈ ఆసుపత్రి చిత్తూరు పట్టణ ప్రజల ఆరోగ్య అవసరాలను మెరుగ్గా తీర్చిదిద్దడంలో, నాణ్యమైన సేవలు అందించడంలో మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ ఆసుపత్రి ఓపిడి సేవలు ఏప్రిల్ 13 నుండి ప్రారంభమ వుతాయన్నారు. ప్రతివారం సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 8,30గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సేవలు అందుబాటులో వుంటాయని ఆసుపత్రి వర్గాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తండ్రి గురజాల చెన్నకేశవులు, మెడికల్ సూపరింటెండెంట్ డా.ఐ. రాజేష్, జిల్లా వైద్యాధికారి డా.నాగభూషణ్‌రెడ్డి, జిల్లా ఆసుపత్రుల అధికారి డా. పద్మాంజలిదేవి, మున్సిపల్ కమీషనరు నరసింహప్రసాద్, మున్సిపలల్ వైద్యాధికారి బా. లోకేష్, చిత్తూరు అసోసియేట్ డైరెక్టరు డా. ఉదయ్ జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా...

డాక్యుమెంట్ రైటర్లు పనిచేయండి

- ఈఏడాది కుప్పంలో రిజిస్ట్రేషన్‌శాఖకు 40కోట్ల టార్గెట్ - జిల్లా రిజిస్ట్రార్ రమణమూర్తి

కుప్పం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: కుప్పంలో డాక్యుమెంట్ రైటర్లు ప్రజలకు ఇబ్బంది లేకుండా పనిచేసుకోవచ్చని జిల్లా రిజిస్ట్రార్ రమణమూర్తి పేరొ్కన్నారు. శుక్రవారం ఆయన కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను సందర్శించారు. గత రెండు రోజులుగా కడ పి.డి. వికాస్ మర్మత్ ఆదేశాలతో డాక్యుమెంట్ రైటర్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్దకు రాలేదు. దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్‌లు ఉన్నా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నామమాత్రంగా రెండు,మూడు అలా జరిగాయి. ఈనేపథ్యంలో జిల్లా రిజిస్ట్రార్ రమణమూర్తి కుప్పంకు వచ్చి పరిస్థితి అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డారు. గతంలో డాక్యుమెంట్ రైటర్లు లైసెన్స్‌లు కలిగి ఉండేవారని అనంతరం ప్రభుత్వం వాటిని రద్దు చేసిందన్నారు. డాక్యుమెంట్ రైటర్లు ప్రజలకు ఇబ్బంది లేకుండా పనిచేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి ప్రజలకు సాయం అందించవచ్చన్నారు. 2025- 26 సంవత్సరంకుగాను కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం టార్గెట్ 19కోట్లు కాగా30కోట్ల దాకా ఆదాయం లభించిందన్నారు. 2026- 27సం॥కు గాను ప్రభుత్వం కుప్పంకు 40కోట్ల టార్గెట్ విధించిందన్నారు.

ఏనుగుల బీభత్సం -రైతుల పంటలు నాశనం

పులిచెర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మండలం పోశంవారి పల్లి పంచాయతీ పరిసర ప్రాంతాల్లో గురువారం రాత్రి అడవి ఏనుగులు బీభత్సం సృష్టించాయి. గ్రామ శివారు వ్యవసాయ పొలాల్లోకి చొరబడిన ఏనుగుల గుంపు రైతులు ఎంతో శ్రమించి సాగు చేసిన పలు పంటలను ధ్వంసం చేసి భారీ నష్టం కలిగించాయి. ముఖ్యంగా రైతు తడకర జయచంద్రరెడ్డి చెందిన వరి పంటను ఏనుగులు పూర్తిగా తొక్కివేసి నాశనం చేసినట్లు స్థానిక రైతులు తెలిపారు. గత రెండు నెలలుగా ఈ ప్రాంతంలో ఏనుగుల సంచారం లేకపోవడంతో గ్రామ ప్రజలు, రైతులు కొంత ఊరట పొందారు. అయితే గత రెండు వారాలుగా మళ్లీ అడవి ఏనుగులు గ్రామ పరిసర ప్రాంతాలకు చేరుకుంటూ పంటలపై దాడులు చేస్తున్నాయి. దీంతో రైతుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. అధిక పెట్టుబడులు పెట్టి సాగు చేసిన వరి, కూరగాయలు, ఇతర పంటలు ఏనుగుల దాడులతో నాశనం కావడంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే పంటల సాగుకు ఎరువులు, విత్తనాలు, కూలీల ఖర్చులు అధికంగా ఉండగా, ఈ విధంగా పంటలు నాశనం కావడం తమను మరింత కుంగదీస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం సకాలంలో అందడం లేదని, అందుతున్న పరిహారం కూడా జరిగిన నష్టానికి సరిపడడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఏనుగుల సంచారాన్ని అరికట్టేందుకు తగిన చర్యలు చేపట్టి, రైతుల పంటలను రక్షించాలని గ్రామస్థులు, రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సంస్కృతానికి పట్టాభిషేకం...

ఘనంగా స్నాతకోత్సవం

తిరుపతి విద్య, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సం అంగరంగ వైభవంగా సాగింది. తిరుపతి మహతి ఆడిటోరియం వేధికగా జరిగిన కార్యక్రమానికి చెన్నై ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీజీనాథన్ కామకోటి, వర్సిటీ ఛాన్సలర్, మాజీ భారత ఎన్నికల అధికారి,పద్మవిభూషణ్ నీడా మంగళం గోపాల స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 5వ స్నాతకోత్సవంలో సంస్కృత వర్సిటీలో యూజీ, పీజీ, పీహెచ్ఎ, డిప్లొమో, పీజీ డిప్లొమో కోర్సులు పూర్తి చేసిన 524 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. అకడమిక్ విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 31మంది విద్యార్థులను బంగారు పతకాలు, నగదు బహుమతులు వరించాయి. స్నాతకోత్సవానికి అతిథులుగా విచ్చేసిన ఐఐటీ డైరెక్టర్ వీజీనాథ్ కామకోటి, ఎన్ఎస్ యు ఛాన్సలర్, పద్మవిభూషణ్ నీడా మంగళం గోపాల స్వామి మాట్లాడుతూ సంస్కృత వర్సిటీలో ఆధునిక టెక్నాలజీని విరివిగా వినియోగిస్తూ నూతన పరిశోధనల వైపు అడుగులు పడాలని సూచించారు. అనంతరం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి వర్సిటీ ప్రగతి, సాధించిన విజయాలు, పరిశోధనలు, జాతీయ అంతర్జాతీయ సదస్సుల నిర్వహణపై సమగ్ర నివేధికను వివరించారు. స్నాతకోత్సవంలో భాగంగా వర్సిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన మహస్వినీ అనే యూనివర్సిటీ రీసెర్చ్ జర్నల్ ప్రథమ, ద్వితీయ భాగాలను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత శుక్ల, రిజిస్ట్రార్ వెంకటనారాయణరావు సభాసంచాలకులు పరమాచార్య గురుకుల కేంద్ర డైరెక్టర్ గణపతి భట్, విభాగాధిపతులు, ఈసీ మెంబర్లు, పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దు

జిల్లా ఎస్పీ తుషార్ డూడి

రామకుప్పం,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

శాంతి భద్రతల పరి రక్షణ లో రాజీ పడవద్దని జిల్లా ఎస్పీ తూషార్ డూడి పేర్కొన్నారు. శుక్రవారం పోలీసు స్టేషన్ లో ఆకస్మికంగా తని ఖీలు చేశారు. ఈ సందర్భంగా విధులు నిర్వహణ, స్టేషన్ పరిశరాలు, సిబ్బంది పని తీరు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్టేషన్ పరిధిలో తీసుకున్న చర్యలను సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ దగ్గర రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాల న్నారు. హత్యలు, హత్యాయత్నాలు, మహిళలు అదృశ్యం , ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు,తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. పోలీసు స్టేషన్ పరిధిలోగల స్కూల్స్ వద్ద, హోటల్స్ ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, అదే విధంగా రాత్రి మరియు పగల బీట్ల పని తీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గుతాయని తెలిపారు. సమాజంలో చైతన్యం తేవడానికి రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు, మహిళలకు మరియు బాలబాలికలకు వారి రక్షణకు సంబంధించిన చట్టాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోలీసు అధికారులు తరచుగా గ్రామాలను సందర్శించాలని, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. వారు అందించే సమాచారంపై తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని, సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్థులను ప్రోత్సహించాలని, స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులను, సీజ్ చేసిన వాహనాలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి డాక్టర్.తరుణ్ పహ్వా, కుప్పం డి.ఎస్.పి పార్థసారధి, ఎస్.బి. ఇన్స్పెక్టర్ మురళీమోహన్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మనోహర్, రామకుప్పం ఎస్.ఐ. శ్రీ వెంకట మోహన్ , స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మండల సర్పంచులకు ఘనంగా వీడ్కోలు సన్మానం...

రేణిగుంట ఏప్రిల్ 10 ప్రభాత వార్త రేణిగుంట మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులను శుక్రవారం శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా ప్రతినిధుల అభినందన సభలో ఘనంగా వీడ్కోలు పలికి సత్కరించారు. సత్కారం అందుకున్న వారిలో గాజులమండ్యం సర్పంచ్ గంగారి రమేష్, అత్తూరు సర్పంచ్ కలపాటి ప్రసాద్, ఎల్లమండ్యం సర్పంచ్ భువనవతి, గురవరాజు పల్లి సర్పంచ్ సైనాద్ బి, గుత్తి వారి పల్లె సర్పంచి మంజుల, జి పాలెం సర్పంచి బత్తెమ్మ, కరకంబాడి సర్పంచి ఈశ్వరమ్మ, కొత్త మంగళం సర్పంచ్ మదన్మోహన్ రెడ్డి, కృష్ణాపురం సర్పంచ్ రాయలు, ఆర్. మల్లవరం సర్పంచ్ ముని వెంకట్రామిరెడ్డి, రేణిగుంట సర్పంచి నాగేషం, శ్రీనివాస ఉదాస పురం సర్పంచి శ్యామల, సూరప్ప కసం సర్పంచి సుధా, తండ్లం సర్పంచ్ సోమలత, తూకివాకం సర్పంచి మునిశేఖర్ రెడ్డి, వెదళ్ళచెరువు సర్పంచ్ శోభ, వెంకటాపురం సర్పంచ్ సుశీల, విప్పమాను పట్టెడ సర్పంచి లక్షీ మ్రపతి రెడ్డి ఉన్నారు. విజయవంతంగా ఐదేళ్ల పాలనను సమర్థవంతంగా నిర్వహించినందుకు వారిని మధుసూదన్ రెడ్డి అభినందించారు. తమపై నమ్మకంతో సర్పంచులుగా ప్రజలకు సేవ చేసే కల్పించిన మధుసూదన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి, రేణిగుంట పట్టణ వైసిపి అధ్యక్షుడు ప్రభాకర్, వైసిపి సీనియర్ నేత దయాకర్ రెడ్డి, పార్టీ నేతలు మహదేవరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ అసం, గణేష్ రెడ్డి, ఆనందరావు, ఇంద్రమ్మ, రమణ, ఇమ్బానాధన్, గుణశేఖర్ రెడ్డి, ఖాదర్ బాషా, లోహి తదితరులు పాల్గొన్నారు..

వడదెబ్బపై అవగాహన కార్యక్రమం

తిరుపతి హెల్త్, ఏఫ్రిల్ 10, ప్రభాతవార్త

తిరుపతి ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ నందు వడదెబ్బ నివారణపై అవగాహన కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ మార్గదర్శకత్వంలో శుక్రవారం నిర్వహించారు. బస్టాండ్ లో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, అక్కడ వేచి ఉన్న ప్రయాణికులకు సూర్యా ఘాతం (వడ దెబ్బ)పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బప్రమాదం పెరుగుతుందని బయట పనిచేసే కార్మికులు, డ్రైవర్లు, కండక్టర్లు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉపయోగించే విధానాన్ని డెమోన్స్ట్రేషన్ నిర్వహించి అక్కడ ఉన్న ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.బస్టాండ్ ఆవరణంలో కూలింగ్ ఏరియాస్, తాగునీటి సదుపాయం, ఓఆర్ఎస్ కార్నర్ పాయింట్లు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ ఓసూచించారు. వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు ఎండలో బయటకు వెళుతున్నప్పుడు టోపీ,రుమాలులేదా గొడుగు ఉపయోగిం చాలని, తేలికపాటి కాటన్ దుస్తులు ధరించాలని, దాహం లేకపోయినా తరచూ నీరు త్రాగాలని, ఓ ఆర్ ఎస్ ద్రావణం, నిమ్మరసం, మజ్జిగ వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయట పనులు మానుకోవాలని సూచించారు. తలనొప్పి, తల తిరగడం,అధిక శరీర ఉష్ణోగ్రత, వాంతులు, అలసట, చమటలు ఆగిపోవడం, అపస్మారక స్థితి వంటి వడదెబ్బ లక్షణాలు ఉంటాయన్నారు. ఒకవేళ ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ద్వారా కండక్టర్లు, డ్రైవర్లు, ప్రజలకు వడదెబ్బ పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడిపిఓ డాక్టర్ రెడ్డి ప్రసాద్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సెల్వియా, డిపిఎమ్ఓ డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి, డీఎస్ఓ డాక్టర్ జితేంద్ర ఆర్టీసీ రీజనల్ మేనేజర్, కంట్రోలర్, యూపీహెచ్సీ వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్సీడీ సిబ్బంది, ఐడిఎస్పి పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్విమ్స్ చే ఐఎస్ మహల్ సచివాలయంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

మహిళలకు మామోగ్రామ్, పాప్ స్మియర్ పరీక్షలు

- చిత్రపటాల ద్వారా క్యాన్సర్ వ్యాధిపై అవగాహన

తిరుపతి హెల్త్, ఏఫ్రిల్ 10, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతిలోని ఐఎస్ మహల్ సచివాలయంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ ప్రొఫెసర్ మరియు పింక్ బస్ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ అంజు దాము ఆడె మార్గదర్శకత్వంలో నోడల్ ఆఫీసర్లు డాక్టర్ భవాని, డాక్టర్ శివసంతోష్ పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను నిర్వహించారు. కాగా, నెహ్రూ నగర్ అర్బన్ పిహెచ్సీ పరిధిలో ఏప్రిల్ 13న చిన్నబజారు వీధి, ఏప్రిల్ 17న రాజన్న పార్కు వద్ద పింక్ బస్ క్యాంపులు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్ అర్బన్ పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత, పింక్ బస్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, డాక్టర్ లావణ్య, ఏఎన్ఎంలు సంపూర్ణ, మణెమ్మ, స్థానిక నాయకులు తలారి బాలయ్య, సికె.రేవతి, సికె.రవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటినుంచి ఉచిత మెగా కంటి శస్త్రచికిత్స శిబిరం

కుప్పం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

చెన్నై శంకర్ నేత్రాలయ, అరవింద కృష్ణస్వామి సిఇఇ మెడలైటిక్ యుఎస్ఎ వారి సహకారంతో ఈనెల 11నుంచి 17వతేది వరకు కుప్పంలో ఉచిత మెగా కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సాయి మాతా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్బాబు తెలిపారు. స్థానిక ఎంఫ్ఎసి జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో ఈ శిబిరం జరుగుతుందన్నారు. అన్ని వసతులు కలిగిన మొబైల్ ఆపరేషన్ థియేటర్ వాహనంలో అవసరం ఉన్న వారికి వైద్యులు కంటి ఆపరేషన్లు నిర్వహిస్తా రన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ ం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9391833999నెంబర్లను సంప్రదించాలని కోరారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కుప్పం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వారికి సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం మిట్టపల్లిలో క్లస్టర్ ఇన్చార్జ్ హైదర్ వలీ, స్థానిక నేతలు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా లబ్దిదారులు సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చలపతి, మంజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీలో అవినీతికి పాల్పడితే చర్యలు

శాంతిపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

ఉపాధిహామీ పథకంలో అవినీతికి పాల ్పడితే కఠిన చర్యలు తప్పవని ఎంపి డిఒ ఎపిఆర్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని చిన్నారిదొడ్డి పంచాయతీ చెంచప్ప చెరువులో జరుగు తున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. పాతపనులకే బిల్లులు చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎఫ్ఎ, టిఎలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. మండలంలో ఎక్కడైనా కూలీలకు పనులు కల్పించకపోవడం, పనుల్లో లోపాలు ఉంటే వెంటనే తన దృష్టికి తేవాలని ఎంపిడిఒ కోరారు.

ప్రతిభ చూపిన నేతలకు సత్కారం

శాంతిపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

తెదేపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుప్పం తెదేపాలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 14మందిని గుర్తించి వారి వివరాలను పార్టీ కేంద్ర కార్యాలయం కుప్పం కార్యాలయంకు పంపింది. ఈ సందర్భంగా ఆ జాబితాలో ఉన్న టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్కుమార్, క్లస్టర్ ఇన్చార్జ్ రాజేంద్రప్రసాద్, యూనిట్ ఇన్చార్జ్ ఆర్ఎస్ మణిలను శుక్రవారం కుప్పం పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరి ంచారు. ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో తెదేపాలో చేరిక

వి.కోట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్రెడ్డి మండలంలో మన ఊరికి-మన ఎమ్మెల్యే కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో బాలేంద్రపల్లి, కుంబార్లపల్లి, బైరుపల్లికి చెందిన పాతిక కుటుంబాలు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గ్రామాల్లో ఎమ్మెల్యే పలు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను మైనార్టీ నేతలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో ఎఎంసి ఛైర్మన్ రాజప్ప, బాలాజీ సూపర్ బజార్ ఛైర్మన్ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రనాయుడు, మండల అధ్యక్షుడు రాంబాబు, కార్పోరేషన్ డైరెక్టర్లు రంగనాథ్, గజేంద్ర, నేతలు అక మ్రల్, ఈశ్వర్, పిఎసిఎస్ ఛైర్మన్ నారాయణస్వామి, ధీరజ్, శబరీష్, జనార్ధనరెడ్డి, గౌస్పీర్, సతీష్, అమర్, ఇక్బాల్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పలమనేరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

పలమనేరు విద్యుత్ శాఖ పరిధిలో ఈ నెల 11న రెండో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పలమనేరు డిఇఇ ఆపరేషన్ జీవన్రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 33 కెవి సబ్ స్టేషన్, మరియు 33 కెవి ఫీడర్స్లో మరమ్మతుల కారణంగా పలమనేరు, అర్బన్, పలమనేరు రూరల్, గంగవరం, బైరెడ్డిపల్లె, వి.కోట మండలాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

-12 లక్షల విలువైన చోరీ సొత్తులు స్వాధీనం

పలమనేరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

పలమనేరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డ అంతర్రాష్ట దొంగలముఠాకు చెందిన నలుగురు దొంగలను పలమనేరు పోలీసులు అరెస్టు చేశారు. తాళాలు వేసిన ఇళ్ళు, గుళ్ళు, మోటార్ సైకిళ్ళు, పొట్టేళ్ళు, డబ్బు, బంగారు, వెండి నగలు నుండి ఏదీ వదలకుండా చోరీలు చేశారు. వీరినుండి రూ. 12లక్షల విలువైన 40 గ్రాముల బంగారు నగలు, 519 గ్రాములు వెండి వస్తువులు, 12 పొట్టేళ్ళు, 2 మోటార్ సికిళ్ళు, పంచలోక కవచం, నంది విగ్రహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్పీ దేగల ప్రభాకర్ విలే కర్లకు తెలిపిన వివరాలు,. కర్నాటక రాష్ట్రం కోలారు జిల్లా బంగారుపేటకు చెందిన బిఎం రామక్రిష్ణప్ప కుమారుడు ఆర్, రాజేంద్ర (57), వి.కోట మండలం ముదరందొడ్డి పంచాయితీ చిన్నాగంపల్లెకు చెందిన వెంకటేశు కుమారుడు ఎస్ మురుగ ఆలియాస్ కాశీ ((34), కోలారు జిల్లా కెజిఎఫ్ తాలూకా, గిడ్డగౌడన హళ్ళికి చెందిన క్రిష్ణప్ప కుమారుడు బికె కన్నణ్ (51), రామకుప్పం మండలం బందార్లపల్లెకు చెందిన శ్రీరాములు కుమారుడు రాజశేఖర్ (29) ఉన్నారు. వి.కోట మండలంలోనూ చుట్టుపక్కల గ్రామాల్లో కొన్ని రోజులుగా జరుగుతున్న చోరీలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పలమనేరు డిఎస్పీ దేగల ప్రభాకర్ ఉత్తర్వుల మేరకు వి.కోట అర్బన్ సిఐ ఆర్ సోమశేఖరరెడ్డి వారి సిబ్బంది రెండు టీములుగా విభజించారు. సాంకేతిక నైపుణ్యం ఆధారంగా వి.కోట మండలం నాయకనేరి చెక్పోస్టు వద్ద, వి.కోట-పేర్నంబట్టు రహదారిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కెఎ 05 ఎంఎల్, 2774 నంబరు గల టయోటా ఇతియోస్ కారును తనిఖీ చేయగా కారులో వున్న నలుగురు వ్యక్తులు పోలీసులను చూసి తప్పించుకోవడానికి ప్రయత్నించారు. వీరిని చాకచక్యంగా పట్టుకొని విచారించగా చోరీ సొత్తులు బయటపడ్డాయి. వీరిలో రాజన్న, రాజేంద్ర అనే వారిపై ఇప్పటికే కర్నాటక రాష్ట్రం విద్యారణ్యపుర, కొడిగే హళ్ళి, బసవేశ్వరనగర్, మడివోల సెంట్రల్ పిఎస్, ముళబాగల్, పుత్తూరు, వి.కోట అర్బన్ పోలీస్ స్టేషన్లలోనూ వివిధ చోరీలకు సంబంధించిన కేసులు ఉన్నాయి. అలాగే ఎస్ మురుగపై కూడా వి.కోట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనూ. పలమనేరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనూ వివిధ కేసులు ఉన్నాయి. ఇక రాజశేఖర్, బికె కణ్ణన్ కూడా ఇళ్ళలోనూ గుళ్ళతో పాటు పొటేళ్ళు, మోటార్ సైకిళ్ళు చోరీ చేసే వారు. నిందితులను కోర్టులో హాజరుపరచి రిమాండుకు పంపి నట్లు డిఎస్పీ తెలిపారు. సమావేశంలో వి.కోట, పలమనేరు సిఐలు సోమశేఖరరెడ్డి, మోహన్రెడ్డి పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

బైరెడ్డిపల్లి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

స్థానిక ఎస్.ఐ. చందనప్రియ హెల్మెట్ ధరించడంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం వలన ప్రాణహాని ఉండదని, ఒక కుటుంబాన్ని కాపాడిన వారు అవుతార న్నారు. తద్వారా ఫైన్ నుండి కూడా తప్పించుకోవచ్చని, దీన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి, హెల్మెట్ ధరించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలియజేశారు.

పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి

-బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు

కుప్పం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

భారతదేశ స్థితిని గతిని మార్చి మహిళా అభ్యున్నతి కోసం తన జీవితాలను త్యాగం చేసిన మహోన్నత భారత స్ఫూర్తి నాయకుడు మహాత్మ జ్యోతిరావు పూలే కు భారతరత్న ప్రకటించాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు డిమాండ్ చేశారు. శుక్రవారం కుప్పం లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 53 మంది భారతరత్న అవార్డు గ్రహీతల్లో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు సరితూగని రాజకీయ నాయకులు ఉన్నారన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలేని గురువుగా ఎంచుకున్నారని, ఈ దేశంలో మొట్టమొదటి మహిళా పాఠశాలను, మహిళా ఉపాధ్యాయురాలను తన జీవిత భాగస్వామి సావిత్రిబాయి పూలేని తీర్చిదిద్ది ఈ దేశానికి అంకితం ఇచ్చిన మహోన్నత వ్యక్తిత్వం గల సిసలైన భారతీయులు మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులని పే ర్కొన్నా రు ఇప్పటికైనా భారతదేశం వారి విగ్రహాలతో పాటు, వారికి భారతరత్న బిరుదు ప్రకటించి దేశం తన గౌరవాన్ని నిలుపుకోవాలని సూచించారు. రేపు జరగబోవు 199వ జయంతి ఉత్సవాల్లో ప్రతి ఒక్క నాయకుడు ఈ డిమాండ్ను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్యక్షులు సతీష్ , కార్యదర్శి గోవిందప్ప, జిల్లా కార్యదర్శి నాగరాజు, గౌరవ సలహాదారులు బాలు, నియోజకవర్గ అధ్యక్షులు మహేష్, రాము, వేలు, అన్న,జిల్లా నాయకులు మావిళ్ళ వెంకటేష్, మణి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం

రామకుప్పం,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

రామకుప్పం మండలం సర్వసభ్య సమావేశం నామమాత్రంగా జరిగింది. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సులోచన గుర్రప్ప అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 10:30 నిమిషాలకి ప్రారంభం కావాల్సిన సమావేశం మధ్యాహ్నం 12:20 నిమిషాలకు ప్రారంభం కాగా అప్పటికి వివిధ శాఖ అధికారులు హాజరు కాకపోవడంతో తుతు మంత్రంగా సాగింది. గ్రామాల్లో మరుగుదొడ్ల బిల్లులు, స్మశాన వాటికకు దారులు, సిసి రోడ్లు చేయాలని సభ్యులు కోరారు. ఎండల తీవ్రతతో గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తించలేదని పలువురు సభ్యులు వ్యవసాయ అధికారులను కోరారు. గోకులం షెడ్ల బిల్లులపై తీవ్ర ఆందోళన చెందారు. దశలవారీగా బిల్లులు వస్తుందని అధికారులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, చింగల్ విండో ఛైర్మన్ మహమ్మద్ రఫీ, ఎంపీడీవో మురళీధర్ రెడ్డి, ప్రభుత్వ వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

22 నెలల తర్వాత ప్రజలు గుర్తుకు వచ్చారా?

-మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ

వి.కోట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మన ఊరికి మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పంచాయతీలలో శాసనసభ్యులు అమర్నాథ్రెడ్డి రెండు రోజులుగా విస్తృతంగా పర్యటించిన విషయం విధితమే. ఈ విషయమై శుక్రవారం మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ఏర్పాటు అయిన 22 నెలల తరువాత ఎమ్మెల్యేకు ఇప్పుడు ప్రజలు గుర్తుకొచ్చారా అని ఎద్దేవా చేశారు. ప్రతి నెల పెన్షన్లు పంపిణీ చేసి ఫోటోలు అప్లోడ్ చేయడం తప్పించి,నూతనంగా ఒక్క పెన్షన్ కూడా మంజూరు చేయలేదని అన్నారు.గత ప్రభుత్వంలో 15 వేల ఇంటి పట్టాలు,10 వేల ఇళ్లకు మంజూరులు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసి 22 నెలలు అయినప్పటికీ ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకపోవడం హాస్యాస్పదమని అన్నారు. ఎడగురికి,బోడిగుట్టపల్లి, నాయకనేరి, ఇంకా అనేక గ్రామాలలో గత ప్రభుత్వంచే నిర్మించబడిన రోడ్లకు సంబంధించిన శిలాఫలకాలను ధ్వంసం చేసి తమ శిలాఫలకాలను నాటడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రొటోకాల్ ప్రకారం కలెక్టర్ పేరును ఎక్కడ శిలాఫలకాలలో కనబరుచుకుండా,పదవీ కాలం ముగిసిన సర్పంచుల పేర్లు అందులో ఉండడం ఎంటనే ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పిఎన్ నాగరాజు,ఎంపీపీ యువరాజ్, వైకాపా శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ

చిత్తూరురూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కార్యాలయం ప్రజాదర్బార్నందు ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో గుడిపాల ఎంపిడివో శిరీష, మున్సిపల్ డిఈ రమణలు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు తులసీరామ్, వెంకటరమణ, ఏవో వేణు, హౌసింగ్ డిఈ శ్రీధర్, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్చౌదరి, పిఏసిఎస్ నీరజాక్షులనాయుడు, వెంకటేష్యాదవ్ తదతరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి

- ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభు త్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శు క్రవారం స్థానిక ఎన్టీఆర్ భవన్లో 2021లో తెదేపా తరపున గెలిచిన తాజా మాజీ సర్పంచులు పద్నాలుగు మందిని ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ఛైర్మన్ పిఎస్ మునిరత్న ం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్బాబు, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్ తదితరులు ఘన ంగా సత్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్సీపాలనలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. గుంతలు పడ్డ రోడ్లకు తట్టమట్టి వేసే నాథుడు సైతం కరువయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, కొళాయిల ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. కడ ద్వారా గ్రామాలకు 8వేల ఎల్ఇడి లైట్లను అందించినట్లు తెలిపారు. తాజా మాజీ సర్పంచులు ఐదేళ్ల కాలంలో ప్రజలకు అందించిన సేవలు మరువలేనివన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సర ్పంచులు సిఎం చంద్రబాబునాయుడు, డిసిఎం పవన్ కళ్యాణ్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, ఉదయ్కుమార్, సుబ్బు,జిల్లా అధికార ప్రతినిధి సాంబశివం, ఏరియా ఆస్పత్రి వైస్ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, కడ సభ్యురాలు సుగుణమ్మ, నాలుగు మండలాల నేతలు పాల్గొన్నారు.

సముద్ర తీర భద్రత బలోపేతం

– సంయుక్త బోటు పట్రోలింగ్ నిర్వహణ
– కృష్ణపట్నం పోర్ట్ నుండి వైట్ కుప్పం వరకు కట్టుదిట్టమైన నిఘా

వాకాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని సముద్ర తీర ప్రాంతాలలో భద్రతను మరింత పటిష్టం చేయుటకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో, కృష్ణపట్నం పోర్ట్ నుండి వైట్ కుప్పం వరకు సముద్ర మార్గంలో బోటు పట్రోలింగ్ నిర్వహించబడింది. వాకాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నిఖిల్ ఆధ్వర్యంలో మెరైన్ పోలీస్ సిబ్బంది, ఫిషరీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని సంయుక్తంగా ఈ పర్యవేక్షణ కార్యక్రమం చేపట్టబడింది. పట్రోలింగ్ సమయంలో సముద్ర మార్గం ద్వారా జరుగవచ్చిన అక్రమ రవాణా, అనుమానాస్పద కదలికలు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచడమేగాక, తీర ప్రాంత భద్రతపై సమగ్ర తనిఖీలు నిర్వహించారు. అదనంగా, మత్స్యకారులకు సముద్రంలో ప్రయాణించే సమయంలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, ప్రభుత్వ నిబంధనలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన పక్షంలో తక్షణమే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని వారికి సూచించారు.

పరీక్షా కేంద్రాలలో రెక్టార్ ఆకస్మిక తనిఖీ

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: ఆచార్య అప్పారావు హెచ్చరిక

తిరుపతి విద్య,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) పరిధిలో జరుగుతున్న ఎల్ఎల్బీ (ఎల్ ఎల్ బి) మొదటి మరియు ఐదవ సెమిస్టర్ పరీక్షలను వర్సిటీ రెక్టార్ ఆచార్య అప్పారావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంజిమేడులోని ఈశ్వరరెడ్డి లా కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా గదులను తిరుగుతూ విద్యార్థుల హాజరును, పర్యవేక్షణ తీరును గమనించారు. అనంతరం వర్సిటీ సిటింగ్ అబ్జర్వర్ డాక్టర్ శ్రీనివాస నాయక్తో మాట్లాడి, కేంద్రంలో తాగునీరు, వెలుతురు వంటి మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రెక్టార్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదు. మాల్ ప్రాక్టీస్కు (కాపీయింగ్) ఏమాత్రం అవకాశం లేకుండా కఠినంగా వ్యవహరించాలి. ఈ తనిఖీలో విశ్వవిద్యాలయ ప్రతినిధులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

23 ఏళ్ల సేవ...వేసవిలో జీతం శూన్యం!

కాంట్రాక్టు లెక్చరర్ల ఆవేదన-ఎస్సీ కమిషన్కు వినతి

తిరుపతి విద్య,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్కు కాంట్రాక్టు లెక్చరర్ల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఏపీ స్టేట్ ఎస్సీ/ఎస్టీ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ టి. చిన్నస్వామి ఈ వినతిపత్రాన్ని అందజేశారు. తి.తి.దే పరిధిలో గత 23 సంవత్సరాలుగా సుమారు 200 మంది కాంట్రాక్టు లెక్చరర్లు సేవలందిస్తున్నారని, కళాశాలల్లో దాదాపు 60 శాతం బోధనా సిబ్బంది వీరేనని ఆయన తెలిపారు. ఇన్ని సంవత్సరాలుగా స్వామివారిని నమ్ముకుని సేవ చేస్తున్నప్పటికీ, వీరికి కనీస సౌకర్యాలు కూడా కల్పించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.23 సంవత్సరాలుగా నిరంతరం విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ, సమ్మర్ సమయంలో వేతనం లేకుండా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యపై కొత్తగా బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వహణాధికారి స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, లెక్చరర్ల జీవితాల్లో స్థిరత్వం తీసుకురావాలని ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు.

డిజిటల్ డెటాక్స్పై పరిశోధన...

ఎస్వీ ఆర్ట్స్ విద్యార్థుల అరుదైన ఘనత

తిరుపతి విద్య ఏప్రిల్,10 ప్రభాతవార్త: ఎస్వీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు నూతన పరిశోధనలతో మెరిసి అరుదైన ఘనత సాధించారు. బీఎస్సీ సైకాలజీ మొదటి సంవత్సరం చదువుతున్న కిరణ్మయి, సాయితేజ, చేతన తమ ప్రతిభను చాటుకున్నారు. సైకాలజీ విభాగాధిపతి ఉమారాణి, అధ్యాపకురాలు డాక్టర్ సుధారాణి మార్గదర్శకంలో విద్యార్థులడిజిటల్ డెటాక్స్ అండ్ సైకాలజికల్ వెల్బీయింగ్ అమాంగ్ కాలేజ్ స్టూడెంట్స్ ఏ సిస్టమేటిక్ రివ్యూ ఆఫ్ ఎవిడెన్స్ అండ్ ఇంప్లికేషన్" అనే అంశంపై సమగ్ర పరిశోధన చేపట్టారు.ఈ పరిశోధనలో డిజిటల్ వినియోగం వల్ల విద్యార్థులపై పడుతున్న ప్రభావం, మానసిక ఒత్తిడి, భావోద్వేగ మార్పులు, ఆందోళన, నిద్రలోపాలు వంటి కీలక అంశాలను లోతుగా విశ్లేషించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులను అభినందిస్తూ, వారి సాధన ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఎముకలు, కీళ్ల ఆరోగ్యం పై సూచనలు

–ఉచిత వైద్యశిబిరంలో డాక్టర్ మారుతి

యూనివర్సిటీ తిరుపతి, ఏప్రిల్ 10ప్రభాతవార్త: పద్మావతి మహిళా విశ్వవిద్యా లయం ఆరోగ్య కేంద్రం, తిరుపతి మారుతి హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం వర్సిటీ ఆరోగ్య కేంద్రంలో బీ.ఎం.డి, డయాబెటిస్, ఫిజియోథెరపీ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. బోధన, బోధనేతర సిబ్బంది, 40 ఏళ్లు దాటిన విద్యార్థినులు, పరిశోధకులు దాదాపు 150 మంది పాల్గొన్నారు. వారికి వైద్యులు ఉచితంగా బిపి, రక్తంలో చక్కెర, ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం మెడికల్ కన్సల్టెంట్ డాక్టర్ కె.పద్మావతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. సాయిశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో మారుతి హాస్పిటల్ ఎండీ డాక్టర్ ఎం.మారుతి కృష్ణ ప్రత్యేకంగా హాజరై సిబ్బందికి ఆర్థోపెడిక్ చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా ఆయన ఎముకలు, కీళ్ల ఆరోగ్యం పై పలు సూచనలు చేశారు. ఎక్కువసేపు కూర్చునే వారు సరైన భంగిమలో కూర్చోవాలని, మధ్య మధ్యలో లేచి నడవాలని సూచించారు. రోజూ కనీసం అరగంట వ్యాయామం చేయడం, యోగా, స్ట్రెచింగ్ అలవాటు చేసుకోవడం ద్వారా కీళ్ల నొప్పులను నివారించవచ్చని తెలిపారు. కాల్షియం, విటమిన్డి సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలని, ఉదయం సూర్యకాంతి పొందడం ద్వారా ఎముకల బలాన్ని పెంచుకోవచ్చని చెప్పారు. మోకాళ్లు, వెన్ను వంటి భాగాల్లో నొప్పులు దీర్ఘకాలం ఉంటే నిరక్ష ్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సరైన పని వాతావరణం, కూర్చునే విధానం పాటించడం ద్వారా ఆర్థో సమస్యలను నివారించవచ్చని తెలిపారు. తర్వాత మారుతి హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హనీషా షుగర్ వ్యాధితో బాధపడుతున్న సిబ్బందికి పలు ఆరోగ్య చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది, మారుతి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

ధనలక్ష్మికి డాక్టరేట్ ప్రదానం



యూనివర్సిటీ తిరుపతి, ఏప్రిల్ 10ప్రభాతవార్త: పద్మావతి మహిళా యూనివర్సిటీ పరిశోధన విద్యార్థిని ఎం.ధనలక్షి ్మకి డాక్టరేట్ ప్రధాన్యం చేసినట్లు వర్సిటీ కార్యాలయం తెలిపింది. తెలుగు అధ్యయన శాఖకు చెందిన. ఆచార్య కొలకలూరి మధు జ్యోతి పర్యవేక్షణలో శ్రీ అట్టాడ అప్పల్నా నాయుడు సాహిత్యం ఉత్తరాంధ్ర జీవితం అనే అంశంపై సిద్ధాంత గ్రంధాన్ని ఆమె సమర్పించారు. ధనలక్షి ్మకి డాక్టరేట్ రావడం పట్ల పలువురు అభినందించారు

మజ్జిగతో ఆరోగ్యం...అవగాహన సదస్సు

తిరుపతి విద్య, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



శ్రీ గోవిందరాజ స్వామి ఆర్ట్స్ కళాశాల (ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కాలేజీ)లోని మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో డ్రింక్ బట్టర్ మిల్క్ అండ్ బి ాల్తి అనే అంశంపై నిర్వహించిన అతిథి ఉపన్యాసం విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన పెంచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పి.వి.కె.ఎన్ డిగ్రీ కళాశాల లెక్చరర్ జి. ప్రసాద్ మాట్లాడుతూ ఎండాకాలంలో మజ్జిగ తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన నీటి శాతం సమతుల్యం అవుతుందని, వేడి ప్రభావం తగ్గుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ బి. సత్యనారాయణ మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఫాస్ట్ ఫుడ్ అలవాట్లు పెరగడంతో జీర్ణ సంబంధిత సమస్యలు అధికమవుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో మజ్జిగ వంటి సహజ పానీయాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. డా. విజయభాస్కర్, డా. కె. శ్రీదేవి, డా. చంద్రయ్య, డా. సులోచన తదితర అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

వేనాటి సంధ్య రెడ్డికి డాక్టర్ ప్రధానం

తడ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం నందు సంస్కృత పరిశోధన విభాగంలో 202526 విద్యా సంవత్సరంలో పీహెచ్డి విజయవంతంగా పూర్తి చేసినందుకు తడ మండలం గ్రద్దగుంట పంచాయితీకి చెందిన గండవరం రమేష్రెడ్డి సతీమణి సంధ్యారెడ్డికి డాక్టరేట్ ప్రధానం చేశారు. ప్రొఫెసర్ కే సత్యనారాయణ పర్యవేక్షణలో సంస్కృత శాస్త్రం పరిశోధనలో ప్రతిభ కనబరిచిన సంధ్యారెడ్డిని విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు అభినందించారు డాక్టరేట్ పట్టా సాధించినందుకు బంధు స్నేహితులు వేనాటి సంధ్యారెడ్డిని అభినందించారు.

విలేజ్ హెల్త్ క్లినిక్కు భూమి పూజ

తడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండల కారూరు పంచాయతీ నందు శుక్రవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా 36 లక్షల వ్యాయంతో నిర్మిస్తున్న విలేజ్ హెల్త్ క్లినిక్ కు పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ కారూరు పంచాయతీ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష ్యంతో విలేజ్ హెల్త్ క్లినిక్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అదేవిధంగా మండలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవికుమార్, ఎంపీడీవో శేఖర్ నాయక్, నాయకులు కల్వి, ఇందుమతి, సెల్వం, నీలకంఠ, జీవ, పళని, టికే శ్రీనివాసన్, గుణసుందరి, విజయమ్మ, పర్వత రెడ్డి కోటీశ్వర్ రెడ్డి, వేనాటి గిరి రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, సుధాకర్, స్వామినాథన్, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

మంగళం పాడులో ఉచిత పశు వైద్య శిబిరం

సూళ్ళూరుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మండలంలోని మంగళంపాడు గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సూళ్లూరుపేట సౌజన్యంతో శుక్రవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రైతులు తమ పశువులకు వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులు పొందారు. పశువుల ఆరోగ్య పరిరక్షణపై వైద్యులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్, సెక్రటరీ బి. రామమ్మ, పశు వైద్యులు డాక్టర్ కె. హరీష్, మణికంఠ, కే. సుబ్రహ్మణ్యం, శివకుమార్, సతీష్, ముని సుబ్బయ్య, ప్రదీప్, జి. సుబ్రహ్మణ్యం, కిష్టయ్య, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, ఏఎంసి సిబ్బంది, ఇతర నాయకులు పాల్గొన్నారు. రైతులు ఈ శిభిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశార్హత పరీక్ష

వెంకటగిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశానికి ఈ నెల 12వ తేదీ అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్ డి.తులసి జ్యోతి తెలిపారు. ఆమె విలేఖరులతో మాట్లాడుతూ ఈ అర్హత పరీక్షకు 227 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, ఉదయం మధ్యాహ్నంవరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. అర్హత పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు ముందురోజే హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని, 12న ఆదివారం ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని చెప్పారు. హాల్ టికెట్పై ఫోటో స్పష్టంగా లేని వారు రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో పాటు పరీక్షకు కావాల్సిన పెన్నులు, ప్యాడ్ తెచ్చుకోవాలని తెలిపారు.

స్వచ్ఛ రథంను పరిశీలించిన జడ్పీ సీఈవో

వాకాడు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్రెడ్డి స్వచ్ఛ రథంను పరిశీలించారు. శుక్రవారం వాకాడు ప్రజా పరిషత్ కార్యాలయంను జిల్లా పరిషత్తు సీఈవో శ్రీధర్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు, మండల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఏవో శ్రీనివాసులను వివరాలని ఆయన తెలుసుకున్నారు. అనంతరం స్వచ్ఛ రథములో ఉన్నటువంటి ఫ్యాన్సీ ప్రొవిజన్స్తో పాటు అదే స్వచ్ఛ రథంలో ప్లాస్టిక్ ను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛ రథం ఉన్నటువంటి యాజమాన్యంతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం స్వచ్ఛ రథం లో ఉన్నటువంటి ఫ్యాన్సీ ప్రొవిజన్స్ ఉన్నటువంటి పై వివరాలను అందజేశారు. మండలంలోని ప్రతి గ్రామంలోకి వెళ్లి రోడ్కి ఇరువైపులా, గ్రామాలలో ప్లాస్టిక్ పదార్థాలను తీసుకొని వారికి కావలసినటువంటి ఫ్యాన్స్ ఐటమ్స్ కానీ ప్రొవిజన్స్ ఐటమ్స్ కానీ, లేనియెడల ప్లాస్టిక్స్ ఉన్నటువంటి రేటు ఎంత ఉందో అంత నగదు డబ్బులు ఇవ్వాలని సూచించారు. దీంతో ప్లాస్టిక్ నిషేధం అంతం అవుతుందన్నారు, కలుషితం లేని రాష్ట్రంగా చూడాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆయన వెంట మండల పరిషత్ ఏవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, పంచాయతీరాజ్ ఏఈ కిరణ్, సంబంధించిన అధికారులు తదితరులు ఉన్నారు.

పేదవారి చిరుపంటను ధ్వంసం చేసిన రెవెన్యూ అధికారులు

వాకాడు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మండలంలోని బాలిరెడ్డిపాలెం గ్రామంలో తుమ్మతాటి. శివ శంకర్ అనే పేద రైతు మొలగనూరు పంచాయతీ స్వర్ణము ఖి నది సమీపాన ఉన్న కాళీ గట్టున వేలాది రూపాయలతో చిరు పంటలు వేసుకున్న సందర్భంలో ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్ సూచనల మేరకు వీఆర్ఏలు దగ్గరుండి తదితరులు చేత అన్యాయంగా ధ్వంసం చేశారు. ఆ పేద రైతు దంపతులతో పాటు కుటుంబం బంధువులు కూడా లోబో దిబో మంటూ ఏడుస్తున్న, భూస్వాములకు లోబడి దళితుడికి అన్యాయం చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. పేదవాడు పేదవాడి గానే ఉండాలా! భూస్వాములు చెప్పిందే రెవెన్యూ అధికారులు చేయడం ఎంతవరకు సబబు మండల ప్రజలు ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. కనీసం పేదవాడు అనే ఇంకిత జ్ఞానం లేకుండా డబ్బులు ఇచ్చి రెవెన్యూ అధికారులు గ్రామ తలారుల చేత పని మనుషుల చేత పెరికించడం న్యాయమా నోటీస్లు ఇవ్వకుండానే పెరికించిన ఘనత దౌర్జన్యం చేసిన రెవిన్యూ అధికారులపై హ్యూమన్ రైట్స్, లోక యుక్త అధికారులు పునరాలించాలని అవసరం వచ్చిందన్నారు. అసలు ఆ ప్రదేశం ఇరిగేషన్ సంబంధించినది అయినప్పటికీ వారి ప్రమేయం లేకుండానే రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకోవడంలో అంతర్యం ఏమిటోనని బాధితులు తమ బాధ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతోపాటు తమకు జరిగిన అన్యాయానికి నష్టానికి ఆత్మహత్య చేసుకునే సంఘటన ఉందని పలువురు గ్రామస్తులు బాధపడుతున్నారు.

జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలి



నాయుడుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: సామాజికవేత్త,సమసమాజ స్థాపన కోసం విశేష కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం సూళ్లూరుపేట నియోజకవర్గ అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్ ఒక ప్రకటనలో కోరారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించినున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు జరుగునున్న జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు,ప్రజలు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు నాయుడుపేటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నాయుడుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: నాయుడుపేట పట్టణంలోని తుమ్మూరు 33/11కేవీ సబ్ స్టేషన్ మరమ్మతుల చేయడం కోసం శనివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈఈ ఎన్ శివశంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. తుమ్మూరు సబ్ స్టేషన్ మరమ్మత్తుల నేపథ్యంలో నాయుడుపేట పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలియజేశారు. పట్టణ ప్రజలు, విద్యుత్ వినియోగదారులు తమ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

తిరుపతి డివిజన్

ఆరవ తరగతిలో చేరుటకు ప్రవేశ పరీక్ష

పెనగలూరు,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనమలూరు మండలం మండలంలో ఉన్నటువంటి ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో చేరుటకు ఈనెల అనగా ఏప్రిల్ 12వ తేదీ నా ఆదివారం ఉదయం ప్రవేశ పరీక్ష జరుగును దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఉదయం స్థానిక ఏపీ మోడల్ స్కూల్ కు హాజరు కావాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సహజ బ్లెస్సి తెలపడం అయినది

గాంధీనగర్లో తాగునీరు,వీధిలైట్లు ఏర్పాటు చేయండ

–టిడిపి ఇన్చార్జి రూపానందరెడ్డికి వినతి

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

రైల్వే కోడూరు మండలం రెడ్డి వారిపల్లె గ్రామపంచాయతీ పరిధి లోని గాంధీ నగర్ తూర్పు భాగంలో నివసించే ప్రజలకు మౌలిక వసతులైన త్రాగునీరు, సిమెంట్ రోడ్లు,వీధిలైట్లు ఏర్పాటు చేయాలంటూ శుక్రవారం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో గాంధీనగర్ ప్రజలు టిడిపి ఇన్చార్జ్,కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డికి వినతిపత్రం అందజేశారు.సిమెంటు రోడ్లు, వీధిలైట్లు, తాగునీటి బోరు వేయాలంటూ ఇదివరకే రెండు మూడు పర్యాయాలు ఎంపీడీవో, తాసిల్దారులకు వినతి పత్రాలు అందజేశామని కానీ ఇప్పటివరకు ఎలాంటి పనులు చేపట్టలేదని ఈ ప్రాంతంలో దాదాపు 70 కుటుంబాల ప్రజల నివాసం ఉంటున్నారని కనీస వసతులు లేక రాక రాకపోకలకు, తాగునీటికి, రాత్రి సమయాలలో వీధిలైట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కనీసం టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి చొరవ తీసుకొని మాకు ఈ మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని గాంధీనగర్ ప్రజలు కోరుతున్నారు.

నేడు విద్యుత్కి అంతరాయం

పెనగలూరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు, చిట్వేలి మరియు పుల్లంపేట మండల లోని విద్యుత్ వినియోగదారులకు ముఖ్య గమనిక పత్తిగుంటవారిపల్లి, బెస్తపల్లి, పెనగలూరు, కొండూరు, పుత్తనవారిపల్లి, దళవాయిపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో రేపు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సబ్ స్టేషన్లో మర్మమతులను మరియు విద్యుత్ లైన్లలో చెట్లను తొలగించడానికి విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతున్నది కావున ప్రజలందరూ గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించవలసిందిగా సి.బాలా జీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ సబ్ డివిజన్,చిట్వేల్, తెలపడం అయినది

పుల్లంగేరు లో ఫ్లడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



పుల్లంపేట, మార్చి 10 ప్రభాతవార్త : పుల్లంపేట సరిహద్దులోని పుల్లంగేరులో గుర్తుతెలియని యువకుడు మృతి చెందాడు ఈ ప్రమాదం ప్రమాదవసత్తు జరిగిందా లేక ఆత్మహత్యచేసి, ఎవరైనా చంపి పడేసారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ఈ విష యమై పుల్లంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

చిట్వేలి ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటా!

–వార్డు మెంబర్ల సన్మానంలో ఉమామహేశ్వర్రెడ్డి

చిట్వేలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : తనను,తన కుటుంబాన్ని ఆదరిస్తున్న చిట్వేలి గ్రామ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని మాజీ చిట్వేలి గ్రామ ఉపసర్పంచ్ వైసిపి నాయకులు చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు. 5 సంవత్సరాలుగా చిట్వేలి గ్రామ ప్రజలకు సేవలందించి పదవీకాలం ముగిసిన నేపథ్యంలో 13 మంది వార్డు మెంబర్లను శుక్రవారం పంచాయతీ ప్రాంగణం నందు ఉమామహేశ్వర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. వార్డు మెంబర్ గా ఉండి మరణించిన షేక్ గౌసియా బేగంకు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో 15వ ఆర్థిక సంఘ నిధులతో 1600 మీటర్ల సిమెంటు రోడ్డు నిర్మాణం, డంపింగ్ యార్డ్ వద్ద ఎకరా స్థలం కబ్జాకు గురికాకుండా ఫెన్సింగ్ నిర్మాణం, వైయస్సార్ సర్కిల్ నందు పంచాయతీ స్థలంలో వ్యాపారానికి అనువైన రూము ఏర్పాటు, అవసరాల అనుగుణంగా స్మశాన వాటికలో పలు ప్రయోజనకర పనులు, పంచాయతీ భవనాన్ని నూతన హంగులతో తీర్చిదిద్దామన్నారు. 14 మంది వార్డు మెంబర్లు ఉండగా ఒక్కొక్కరికి నాలుగు చొప్పున బస్టాండు, పాఠశాల సముదాయం, ప్రజలకు అవసరమైన పలు చోట్ల 56 సిమెంటు బెంచీలను ఏర్పాటు చేశామన్నారు. వీధిలైట్లు, చెత్త సేకరణ, వీధుల పరిశుభ్రత, మంచినీరు అందించడంలో ఎక్కడ రాజీ పడలేదని సకాలంలో ప్రజలకు సేవలు అందించామన్నారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు ప్రజలకు, సహకారాలు అందించిన అధికారులకు,సేవలు అందించిన సిబ్బందికి రుణపడి ఉంటానని సభాముఖంగా తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో మరియు ప్రత్యేక అధికారి శ్రీనివాసులు పంచాయితీ డిప్యూటీ ఎంపీడీవో నష్రినా బేగం, సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో అనిల్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ పదవిని అలంకారంగా కాక; బాధ్యతగా చేపట్టి గ్రామ ప్రగతిలో ఉమామహేశ్వర్ రెడ్డి అందించిన సేవలను కొనియాడారు. పదవులు శాశ్వతం కాదని, అందించిన సేవలు శాశ్వతమని పేర్కొంటూ పలువురు వక్తలు ఉప సర్పంచ్ సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు,పంచాయతీ కార్యదర్శులు పాణ్యం రమణయ్య, ముత్తయ్య, పంచాయతీ సిబ్బంది నరసింహ, వెంకటేశు శివ, పారిశుధ్య కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పురోగతి పనులకు శ్రీకారం

చిట్వేలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

మండల సర్వసభ్య సమావేశం వేదికగా ప్రజాప్రతినిధులు, సేవా సంస్థలు,పాత్రికేయులు బస్టాండు ప్రాంగణ అభివృద్ధికి కృషి చేయాలని కోరిన తక్షణమే.. తన ఒక నెల వేతనాన్ని అభివృద్ధికి ప్రకటిస్తూ స్పందించి, పనులను చేపట్టిన శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఔదార్యానికి చిట్వేలి మండల జనసేన నాయకులు మాదాసు నరసింహ, జనసేన నాయకులు, కూటమి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో తాను మాట్లాడుతూ ఆర్టీసీ ప్రాంగణం చెట్లు, చెత్తతో పేరుకుపోయి అసౌకర్యంగా ప్రయాణికులకు సమీప ప్రజలకు ఇబ్బందిగా ఉన్న విషయాన్ని ఎమ్మెల్యేకు తెలిపిన వెంటనే ముందుకు వచ్చి పురోగతి పనులకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. ప్రత్యేక చొరవ చూపి ఆర్టీసీ ప్రాంగణ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ హామీ ఇచ్చినట్లు మాదాసు నరసింహ తెలిపారు.

కరెంటు వినియోగదారులకు సమస్యలు రాని ఇవ్వం

రైల్వే కోడూరు, రూరల్ ఏప్రిల్ 10ప్రభాతవార్త :

రైల్వే కోడూరు ప్రాంతంలో ఉన్న విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి సమస్యలు తలెత్తనికుండా విద్యుత్ అధికారులు అందుబాటులో ఉంటారని తిరుపతి జిల్లా విద్యుత్ ఎస్ ఈ చంద్రశేఖర రావు అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలంలోని రాఘవ రాజపురం వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ను సంబంధిత సిబ్బందితో తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్తు, సరఫరాను అందిస్తామని రైతులకు పగటిపూట విద్యుత్ సరఫరా 9గంటలు సరఫరా చేస్తామన్నారు. విద్యుత్ ప్రమాదాల పట్ల సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా విద్యుత్ చోరీ కాకుండా చూడాలని విద్యుత్ బిల్లులను పెండింగ్ లేకుండా వినియోగదారులు సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ గంగాధర్రెడ్డి, డిప్యూటీ ఈఈ చింతం బాలాజీ, ప్రియదర్శన్ రెడ్డి 5 మండలాల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాముల వారి మందిరంలో అన్నదానం

వెంకటగిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: పట్టణంలోని తూర్పు వీధిలో వెలసి ఉన్న శ్రీరాముల వారి మందిరంలో శ్రీరామ నవమిఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పూజలు నిర్వహించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో అన్నదానం చేశారు. ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయంలో ఎమ్మెల్యేని సత్కరించారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

వైకాపా ప్రభుత్వంలో పేదల భూములను... దౌర్జన్యంగా ఆక్రమించారు

- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: గత వైసిపి ప్రభుత్వం లో దౌర్జన్యంగా పేదల భూములను ఆక్రమించి ఇబ్బంది ఎమ్మెల్యే కురుగొండ రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పిచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలు లేకుండా ప్రభుత్వం పరిష్కరిస్తుందని చెప్పారు. ప్రజా దర్బార్‌లో సమస్యలపై వచ్చిన వినతి పత్రాలు పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వెంకటగిరి మున్సిపాలిటీలో 25నుంచి 36కు వార్డుల పెంపు ఎమ్మెల్యే సంరక్షించారు. పట్టణ జనాభా మరియు భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా వార్డుల సంఖ్యను ప్రస్తుతమున్న 25 నుంచి 36 కు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. వార్డుల విభజన ముసాయిదా ప్రక్రియను ఈ నెల 26వ తేదీ నాటికి పూర్తి చేసి, 27వ తేదీ నుంచి మే నెల 3వ తేదీ వరకు ప్రజల నుంచి అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తామని కమిషనర్ ఈగ కిరణ్ తెలిపారు. స్వీకరిస్తామని తెలిపారు. 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఆయా అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి, తుది నివేదికను జిల్లా కలెక్టర్ కి పంపుతామని వివరించారు. సగటున ప్రతి వార్డుకు 1434 జనాభా, సుమారు 1420 మంది ఓటర్లు ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. డబుల్ ఎంట్రీ ఓట్లను నివారించడానికి పకడ్బందీగా యాప్ ద్వారా పరిశీలన జరుపుతామని చెప్పారు. కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకున్న వారికే టికెట్ ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు సమన్వయంతో, కలుపుగోలుగా పని చేసి రాబోయే ఎన్నికల్లో మొత్తం 36 వార్డులను కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో కమిటీల ద్వారా పారదర్శకంగా మెజారిటీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకే టికెట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో ప్రభుత్వ సహకారంతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం ముమ్మరంగా సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, పెన్షన్లు అందుతున్నాయని గుర్తుచేశారు. ఒకే ఇంట్లో ఇద్దరికి పెన్షన్లు వస్తున్న వారు, వికలాంగుల పెన్షన్లు పొందుతున్న వారు సంతోషంగా ఉన్నారని తెలిపారు. నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, నాయకులు మురళి గౌడ్, ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి, కమిషనర్ ఇగా కిరణ్, ఆర్ అండ్‌డిఈ శ్రీనివాసులు, ఏ ఈ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

తడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త : వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల్లో అవినీతి, ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం తడ పంచాయితీలో ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాల్లో భారీ అవినీతి జరిగిందని పెన్షన్ దారుల వద్ద వాలంటరీలు 500 రూపాయలు వసూలు చేసే వారని తమ దృష్టికి వచ్చిందని అదేవిధంగా గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఓటర్లకు సంక్షేమ ఫలాలు అందకుండా వైసీపీ నాయకులు అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని మండలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఆరోగ్య సమస్యలతో ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నామని తెలిపారు. ప్రజా దర్బార్ వేదికగా పలువురు నాయకులు తడ పట్టణానికి మార్కెట్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని తడ తడకండ్రిగ పంచాయతీలను కలిపి మున్సిపాలిటీ చేయాలని ప్రతిపాదన తీసుకొచ్చారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ధైర్యలక్ష్మిగా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారని పిరికిపందలు వైసీపీ నాయకులు ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుకు రాలేదని ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రజల వద్దకే వెళుతున్నామని తెలియజేశారు. తడ తడ కండ్రిగ పంచాయతీల్లో సుమారు 50 వేల ఓటర్లు పైగా ఉన్నాయని జనాభా ప్రతిపాదికన మున్సిపాలిటీ ఏర్పాటు చేసే విధంగా మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు అదేవిధంగా తడ పట్టణంలో ప్రధానంగా ఉన్న సమస్య మార్కెట్ ఏర్పాటుకు స్థలం ప్రతిపాదన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీడీవోను అదేశించారు గ్రామ తీర్మానం ఆమోదించి కబ్జాకు గురవుతున్న కోనేరును చదును చేసి మార్కెట్ ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదన తీసుకురావాలని అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవికుమార్, ఎంపీడీవో శేఖర్ నాయక్, నాయకులు సెల్వం, పళని, టికే శ్రీనివాసన్, లాయర్ సుదర్శన్, పరస రాజా, పర్వత రెడ్డి కోటేశ్వర్‌రెడ్డి, విజయమ్మ గుణసుందరి,రవి, సుధాకర్, వేనాటి గిరిరెడ్డి శ్యామ్ సుందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో మంచి భవిష్యత్ నిర్మించుకోవాలి

విద్యార్థులకు ఎమ్మెల్యే భాను సూచన

పుత్తూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగుతూ మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ సూచించారు. ప్రతి వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ అమూల్యమైంద న్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ 43వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు కష్టపడి చదివి తన కుటుంబానికి, తాను చదివిన కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు కాలేజీలో చదువు తో పాటు ప్రవర్తన, నడవడికను తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ కాలేజీలో విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం రూ. 20 లక్షల రూపాయలతో నిర్మించిన మహిళల టాయిలెట్స్ గదులను ఎమ్మెల్యే ప్రారంభిం చారు. వివిధ పోటీల్లో గెలుపొందిన, మెరిట్ పొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ కోటేశ్వరయ్య, డాక్టర్ మన్యం నరసింహులు, ఎస్ఆర్ఎస్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి.గోపాల్‌రెడ్డి, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే పిజిఆర్ఎస్

ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్

పట్టించుకోని మునిసిపల్ అధికారులు

పుత్తూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : ప్రజల సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను (పిజిఆర్ఎస్) నిర్వహిస్తోందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. శుక్రవారం పుత్తూరు మునిసిపాలిటీలో పబ్లిక్ గ్రీవెన్స్‌లో ఆయన పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ఏడుగురు ఫిర్యాదలు అందజేశారు. అందులో రేషన్ కార్డుల కోసం 3, భూసేకరణలో పరిహారం పెంచి ఇవ్వాలని 1, ఇళ్ల పట్టాల కోసం 2, అనుభవ హక్కు పత్రానికి సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. ఇందులో ఒక రేషన్ కార్డు సమస్యను, భూఅనుభవ హక్కు పత్రం సమస్యలను రెవెన్యూ శాఖాధికారులు తక్షణమే పరిష్కరించారు. మునిసిపాలిటీ సంబంధించి వచ్చిన ఫిర్యాదులను అధికారులు పక్కన పడేసినట్టు తెలుస్తోంది. వెంటనే పరిష్కరించాల్సిన సమస్యలున్నప్పటికీ అధికారులు పెద్దగా స్పందించలేదు.

వరకట్న వేధింపుల కేసులో...

నిందితులకు జైలు శిక్ష, జరిమానా

తిరుపతి,ఏప్రిల్ 10ప్రభాతవార్త: వరకట్నం వేధింపుల కేసులో నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శుక్రవారం తీర్పునిచ్చారు. తిరుపతి మహిళ డిఎస్పీ శ్రీలత వివరాలతో...తిరుపతిలో ఉంటున్న కుడితి సౌందర్యసుష్మ ఆమె భర్త హేమకృష్ణ, అత్త సావిత్రి, మామ సుబ్రమణ్యం, ఆడబిడ్డ సుధాప్రియ తదితరులు వరకట్న వేధింపులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేసింది. మహిళా పోలీస్ స్టేషన్‌లో వరకట్న నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పర్యవేక్షణలో నమోదైన వరకట్న వేధింపుల కేసులోదర్యాప్తు ప్రక్రియలో మొత్తం 8 మంది సాక్షులను విచారణ చేశారు. తిరుపతి 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయబడింది. కోర్టులో విచారణ పూర్తయ్యి, నిందితులను దోషులుగా తేల్చారు.నిందితులకు ఒక్కొక్కరికి ఆరు నెలల సాదారణ జైలు శిక్ష ,10 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది.

వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్

ఏడాది పొడిగింపు : జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు,ఏప్రిల్ 10ప్రభాతవార్త: రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులు ,వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు అమలు చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ మరో ఏడాది 2026-27 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్ ఉత్తర్వులు జారీ చేశారనీ, జిల్లాలోని అక్రెడిటేటెడ్ జర్నలిస్టులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని చిత్తూరు జిల్లా అక్రిడేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టులు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫ్రీలాన్స్, వెటరన్ జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం మాదిరిగా వివిధ ఎంపానల్డ్ ఆసుపత్రుల ద్వారా గుర్తింపు పొందిన అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా ఎటువంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేకుండా క్యాష్ లెస్ వైద్య సేవలు అందించే లక్ష్యంతో వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ను ప్రవేశపెట్టడం జరిగింది. ఈనెల 1వ తేదీ నుండి 2027 మార్చి 31 వరకూ పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.

పర్యావరణ హితం కోసం పనిచేద్దాం

-ప్లాస్టిక్ వాడకం నిషేధిద్దాం

-రూపార్స్‌కార్యదర్శి చిట్టిబాబు

చిత్తూరురూరల్,ఏప్రిల్ 10ప్రభాతవార్త: రోజురోజుకూ పెరిగిపోతున్న సూర్యుని వేడి తగ్గించుకోవడంతోబాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని రూరల్ యాక్షన్ ఫర్ సోషల్ సంస్థ కార్యదర్శి పి.చిట్టిబాబు తెలిపారు. ఇంటింటా మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాల న్నారు. ప్లాస్టిక్ వాడకంతో అనేక అనర్థాలు ఉన్నాయని, వీలైనంతవరకు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని హితవు చేశారు. శుక్రవారం ఉదయం పాలసముద్రం మండలం వనదుర్గపురం యానాది కాలనీలో అమ్మ యాక్ట్స్, రూరల్ యాక్షన్ ఫర్ సోషల్ సంస్థ సంయుక్తంగా సిఆర్ఐ/భూమిహిత కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో కలసి జరిగిన చర్చావేదికలో విఆర్ఓ వెంకటాచలం మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉపయోగం వలన కలిగే ఇబ్బందులు గురించి తెలిపారు. సంస్థ కార్యదర్శి చిట్టిబాబు మాట్లాడుతూ పర్యావరణంలో వస్తున్న మార్పులతో చేపట్టాల్సిన అంశాలు గురించి చెప్పారు. పర్యావరణ ప్రేమికుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విచ్చలవిడిగా పడేస్తున్న చెత్త, ప్లాస్టిక్ వలన భూమికి జరిగే నష్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భూమిహితులు, శిక్షణ తీడుకున్న శిక్షకులు రాజేశ్వరి, ఉమ, ఆర్గనైజర్ నాగరాజు, లలిత, శాంతి, ఎలమ్మ, భూమిహితులు, కోఆర్డినేటర్, ఆర్గనైజర్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

తిరుపతిలో ఐదువేల సభ్యత్వాలు పూర్తి

-జనసేనపార్టీ ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్

తిరుపతి,ఏప్రిల్ 10ప్రభాతవార్త: తిరుపతిలో జనసేనపార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని, ఇందుకు యువతను ప్రోత్సహించి ముందుకు వెళతానని నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్ తెలిపారు. యువతను, ప్రజలను కలసి సమస్యలు తెలుసుకుని పార్టీ అధినేత,డిసిఎం పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు పనిచేస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలతో కలసి పనిచేసి విజయం సాధిస్తామన్నారు. తిరుపతి నియోజక వర్గంలో చేపట్టిన పార్టీ సభ్యత్వం నమోదు ఐదువేలు పూర్తయిందని, సహకరించిన అందరికీ,యువతకు కిరణ్‌రాయల్ ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే అధినేతను కలసి వివరిస్తానని చెప్పారు.

అవార్డుతో ఆనందం

తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ 5వ స్నాతకోత్సవంలో ఎం.ఏ. సాహిత్యంలో బంగారు పతకం అందుకుంటున్న భానుజ మణివణ్ణన్

ప్రభాతవార్త-తిరుపతి

తిరుపతి డివిజన్

కొన్నది 5 ఎకరాలు...ఆక్రమించింది 20 ఎకరాలు
-చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

తొట్టంబేడు ఏప్రిల్ 10 ప్రభాతవార్త: తొట్టంబేడు మండలంలో ఆక్రమణలకు హద్దూ ఆపు లేకుండా పోతుంది. ఆవగింజంత స్థలం దొరికితే చాలు తిష్ట వేసి ఆకాశమంతా మాదే అన్నట్లు ఆక్రమణలు సాగుతున్నాయి. తహశీల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఆక్రమణలు జరుగుతున్నా పట్టించుకునే దిక్కులేదు. సంబంధిత రెవెన్యూ అధికారులను వివరణ కోరితే ఫిర్యాదు లందలేదని, అందితే చూస్తామంటూ చోద్యం చూడటం సమాధానం చెప్పటం ఆశ్చర్యమేస్తుంది. ఓ వైపు ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంత మౌతుండగా మరో వైపు కొనేది కాస్తంత ఆక్రమించేది కొండంత అన్నట్లు మారుతుంది. ఇక్కడ ఆక్రమణలకు అద్దుఆపు లేకుండా పోతుంది.

కొనింది ఎంత? ఆక్రమించింది ఎంత?:

తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు పంచాయతీ శ్రీకాళహస్తి చెన్నై రహదారికి ఆనుకొని ప్రభుత్వ కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఓ వ్యక్తి ఐదు ఎకరముల మిలిటరీ భూమి పేరుతో కొనుగోలు చేసి దాని చుట్టూ ఉన్న రాళ్లు, రప్పలతో నిండి ఉన్న ప్రభుత్వ భూమిపై కన్నేసి తన ఆధీనంలోకి తెచ్చుకోవడానికి కొందరు రెవెన్యూ అధికారుల ప్రోత్భలంతో మొక్కల పెంపకం చేస్తూ సాగు చేసి ఆపై తన పైకి తన కుటుంబీకుల పైకి మార్చుకోవడానికి సర్వం సిద్ధం చేసుకున్నారు. అయితే ఈ విషయమై గతంలో పలు వార్తాపత్రికలలో ప్రచురించినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు అయితే తొట్టంబేడు పంచాయతీలో గల కూటమి నాయకులు ప్రభుత్వ భూములు కనుమరుగవుతున్నాయని తొట్టంబేడు రెవెన్యూ అధికారులకు అర్జీల రూపంలో పిజిఆర్ఎస్ నందు అదేవిధంగా సమాచారకు చట్టం కూడా కట్టినప్పటికీ ఏమీ తెలియనట్లుగా రెవెన్యూ అధికారులు ఎవరిస్తున్న తీరు మండల ప్రజలను ఆలోచింపచేస్తున్నది. కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కళ్ళ ముందరే కబ్జాలు చేస్తూ ఉంటే రెవెన్యూ అధికారులు మాత్రం నమ్మకు నిరుతునట్లు వివరిస్తున్నారు. ఈ రెవెన్యూ కార్యాలయంలో పొజిషన్లో సర్టిఫికెట్లకు భారీ గిరాకీ ఉన్నది. సర్వే నెంబర్లు మార్చి ఇవ్వడంలో తొట్టంబేడు రెవెన్యూ అధికారులకు లేరు సాటి. అందువల్ల ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు ఈ మండలంలో అధికారుల చుట్టూ కీ కడుతున్నారు.ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు చొరవ తీసుకొని తొట్టంబేడు మండలంలో గల ప్రభుత్వ భూములను కాపాడాలని ఈ ప్రభుత్వ భూములకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఎవరైనా అక్రమంగా ప్రవేశిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

అసత్య ప్రచారాలు మానుకో జగన్

ఏర్పేడు ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం పై వైసిపి దాడి ఏబీఎన్ రాధాకృష్ణపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేసినటు వంటి వ్యాఖ్యలపై ఖండిస్తూ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి గురువారం ఏర్పాయించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాదులోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసిపి అల్లరి మూకలు దాడి చేయడం కార్యాలయం ముందు ధర్నా చేయడం దారుణం అన్నారు. అదేవిధంగా వైసీపీ ఏబీఎన్ రాధాకృష్ణని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే కేసులు పెట్టి ప్రతి పోలీస్ స్టేషన్లకు కక్షగట్టి తిప్పిస్తాం అదేవిధంగా ఏబీఎన్ ఛానల్ని అధికారంలోకి వచ్చిన మొదటి రోజే మొదటి సంతకం పెట్టి పత్రికను మీడియాని క్లోజ్ చేస్తానని చెప్పడం చాలా దారుణం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

క్షేత్ర స్థాయి అవగాహన అవసరం

తొట్టంబేడు ఏప్రిల్ 10 ప్రభాతవార్త: గ్రామపంచాయతీ స్థాయిలో లేఔట్లు నిర్వహణ మరియు అనుమతి లేని అనధికార లేఔట్లు నియంత్రణ బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్సు మరియు గ్రామస్థాయిలో ఆక్రమణలపై చర్యలు, సంతులిత అభివృద్ధి తో కుడు కొన్న గ్రామ అభివృద్ధి అనే అంశాల మీద తొట్టంబేడు మండలం అభివృద్ధి అధికారి ఈటిసి సురేంద్ర సీనియర్ ఫ్యాకల్టీ మధుసూదన్ ,నాగేశ్వర రావు హనుమంత రావు పర్యవేక్షణలో చిత్తూరు తిరుపతి, కడప అన్నమయ్య, కర్నూలు నంద్యాల, అంతఃపురం, సత్యసాయి జిల్లా సంబంధించి నటువంటి 254 మంది గ్రేడ్ 4 మరియు గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు తొట్టంబేడు మండలం తొట్టంబేడు లోని లే అవుట్ ను గ్రామపంచాయతీని పరిశీలించారు. విస్తరణ శిక్షణ కేంద్రంలో ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి గ్రామ పంచాయతీ స్థాయిలో భవన నిర్మాణ అనుమతులు లేఅవుట్ల నిర్వహణ ఏ విధంగా నిర్వహించాలి గ్రామ పంచాయతీల పాత్ర డిజిటలికరణలో భాగంగా లేఔట్లను ఏ విధంగా అనుమతులు ఇస్తారు అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ పర్యటనకు విస్తరణ శిక్షణ కేంద్రం ఫ్యాకల్టీ సభ్యులు మధుసూదన్, రూపా రాణి , నాగేశ్వర రావు ,హనుమంత రావు, జై కె రెడ్డిగారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరిప్రియ గ్రామపంచాయతీ స్థాయిలో ఉన్నటువంటి ఆరు లేఔట్ల గురించి భావన నిర్మాత నిర్మాణ అనుమతుల గురించి వివరించారు అదేవిధంగా క్షేత్రస్థాయిలోపై అంశాలకు సంబంధించి మంచి అవగాహన ఉంటే తప్పితే స్పష్టమైన మరియు నైపుణ్యబద్ధమైన పరిపాలన అందించలేరు అని సీనియర్ ఫ్యాకల్టీ మధుసూదన్ తెలియజేశారు. ఈ క్షేత్రస్థాయి సందర్శనకు సహకారం ఇస్తున్నటువంటి తొట్టంబేడు మండల అభివృద్ధి అధికారి పి సురేంద్రనాథ్ విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ విద్యా రామ కృతజ్ఞతలు తెలియజేశారు.

సర్వేలు జాప్యం అనేది నిర్లక్ష్యం కాదు...పరిస్థితుల ప్రభావం
– సర్వేల్లో ఆలస్యం – బాధ్యత ఎవరిది? వ్యవస్థలో లోపాలే కారణమా?

వరదయ్యపాలెం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాల అమలు కోసం నిర్వహిస్తున్న వివిధ సర్వేలు ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో జాప్యానికి గురవుతున్నాయి. ఈ ఆలస్యాలకు ప్రధాన కారణం సిబ్బంది కొరత మాత్రమే కాకుండా, అందుబాటులో ఉన్న సిబ్బందిపై అధిక భారం పడటం కూడా. ముఖ్యంగా వెల్ఫేర్ అసిస్టెంట్లపై మొత్తం బాధ్యత పడటం వల్ల సర్వే ప్రక్రియ మందగిస్తోంది. ఇతర విభాగాలైన జూనియర్ లైన్ మేన్, ఏఎన్ఎంలు అత్యవసర సేవలతో బిజీగా ఉండటం, డిజిటల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిబ్బంది తమ విధుల్లో నిమగ్నమవడం వల్ల సర్వేలకు సహకారం తగ్గింది. ఇక సర్వేయర్లు, వీఆర్ఓలు రీసర్వే పనుల్లో నిమగ్నమై ఉండగా, మహిళా పోలీసు సిబ్బంది డెప్యూటేషన్ డ్యూటీల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఫీల్డ్ స్థాయిలో సర్వే బాధ్యతలు దాదాపు పూర్తిగా వెల్ఫేర్ అసిస్టెంట్లపై పడుతున్నాయి. ఇది ఒక వ్యక్తి లేదా ఒకే విభాగం భుజాలపై ఎక్కువ భారాన్ని మోపినట్లే. ఫలితంగా సర్వేలు సమయానికి పూర్తికాకపోవడం సహజమే.ప్రజల పరిస్థితి కూడా సర్వే ప్రక్రియకు అడ్డంకిగా మారుతోంది. ఎక్కువ మంది ప్రజలు రోజువారీ జీవనోపాధి కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు పనుల్లో నిమగ్నమై ఉంటారు. అందువల్ల ఆఫీస్ సమయాల్లో అందుబాటులో ఉండటం కష్టసాధ్యం. సాయంత్రం లేదా రాత్రి వేళల్లోనే వారు ఇంటికి చేరుతారు.దీంతో సర్వే సిబ్బంది కూడా అసౌకర్య సమయంలో పని చేయాల్సి వస్తోంది. ఇక ఓటీపీ (ఓటీపీ) సమస్య ప్రజల్లో భయాన్ని కలిగిస్తోంది. ప్రతి సర్వే సమయంలో పలుమార్లు ఓటీపీ చెప్పాలని కోరడం వల్ల మోసపోతామేమో అనే అనుమానం ప్రజల్లో పెరుగుతోంది. సైబర్ మోసాల నేపథ్యంలో ఈ భయం సహజమే.అధికారులు ప్రజలు అందుబాటులోకి వస్తే అక్కడ నెట్ సేవలకు అంతరాయం కూడా జాప్యంకు కారణం అవుతుంది. ఈ పరిస్థితుల్లో ప్రజలు సర్వేలకు సహకరించడంలో వెనుకంజ వేస్తున్నారు. ఈ సమస్యలకు పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అన్ని విభాగాల సిబ్బందిని సమన్వయం చేసి, సర్వేలకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి. సర్వే సమయాలను ప్రజలకు అనుకూలంగా మార్చడం, ఓటీపీ అవసరాన్ని తగ్గించడం లేదా స్పష్టమైన అవగాహన కల్పించడం అవసరం. అదనంగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా సర్వేలను వేగవంతం చేయవచ్చు. సర్వేలు కేవలం డేటా సేకరణ కోసం కాదు, ప్రజలకు అందాల్సిన సేవల పునాది. ఈ ప్రక్రియలో లోపాలు ఉంటే, దాని ప్రభావం నేరుగా ప్రజలపైనే పడుతుంది. అందువల్ల వ్యవస్థలో మార్పులు తీసుకురావడం అత్యవసరం.

గాయపరచుకున్న వ్యక్తి మృతి....

రేణిగుంట ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రేణిగుంట మండలం మామండూరు గ్రామం గంగమ్మ గుడి వద్ద తనకు తాను కత్తితో పొడుచుకొని గాయపడి ఆస్పత్రిలో పొందుతున్న పాపేరి కృష్ణమూర్తి గురువారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు రేణిగుంట మండలం మామండూరు గ్రామం గంగమ్మ గుడి వద్ద మార్చి నెల 21వ తేదీ రాత్రి మునెమ్మపై కత్తితో దాడి చేసి ఆ తరువాత తనకు తాను కత్తితో గాయపరుచుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాపేరి కృష్ణమూర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పోలీసులు బంధువులకు అప్పగించారు. కేసుకు సంబంధించి తదుపరి చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండదు...

రేణిగుంట ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రేణిగుంట మండలంలో దాదాపు అన్ని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ ఎస్పీడీసీఎల్ రేణిగుంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని కరకంబాడి సబ్స్టేషన్, గురవరాజు పల్లి సబ్ స్టేషన్, ఎల్ల మండ్యం సబ్స్టేషన్, గురవరాజు పల్లె సబ్ స్టేషన్, గాజులమండ్యం సబ్స్టేషన్, కుర్ర కాలువ సబ్ స్టేషన్, తూకివాకం స్టఫ్ స్టేషన్ లనందు సబ్ స్టేషన్ మెయింటెనెన్స్, మరమ్మత్తులు, విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం తదితర కారణాల దృష్ట్యా ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యతపై...
వంద రోజుల ప్రణాళికపై సమీక్ష

విజయపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: విజయపురం మండలప్రజా పరిషత్ కార్యాలయంలో జల వనరులశాఖ ఆధ్వర్యంలో నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యతపై వంద రోజుల ప్రణాళికపై అధికారులతో ఎంపీపీ లక్ష్మిపతిరాజు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షపునీటిని వృథా కాకుండా ఒడిసిపెట్టి చెరువులను పూర్తిగా నింపేందుకు అవసరమైన పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులకు పేర్కొన్నారు. మండల పరిధిలోని చెరువులకు నీరు వచ్చే సప్లయ్ చానెల్స్, ఫీడర్ చానెల్స్ లను పరిశీలించి అవసరమైనపనులు చేపట్టేందుకు ఎస్టిమేషన్లు వేయడం, చెరువులు, కాలువలు ఆక్రమణలో ఉంటే ఆక్రమణలను తొలగించి ట్రెంచ్లు కొట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను కూడా అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. సమావేశంలో ఎంపీడీవో హరి ప్రసాద్రెడ్డి, ఇరిగేషన్ ఏఈఈ ప్రశాంత్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈఈ గిరీష్కుమార్, ఏపీవో కవిత, టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్రాజు, కోసలనగరం సింగిల్విండో అధ్యక్షుడు బాబుయాదవ్, మండలంలోని పలువురు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, శాప్ చైర్మన్

తిరుపతి క్రీడ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: తిరుపతిలోని గొల్లవానిగుంటలో నూతనంగా నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణాన్ని, స్థానిక శాసనసభ్యులు ఆరిణి శ్రీనివాసులు, శాప్ చైర్మన్ రవి నాయుడులు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రణాళిక బద్దంగా నిర్దిష్ట సమయానికి, ఎలాంటి అవకతవకలు జరగకుండా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారితో పాటు క్రీడాధికారులు, కోచ్లు ఉన్నారు.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుందాం

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ఐసీడీఎస్ ప్రాజెక్టు పుత్తూరు మున్సిపాలిటీ చెర్లోపల్లి దళితవాడలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా తల్లుల సమావేశంలో సీడీపీవో ఇన్చార్జి పి.సంధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు ప్యాకేజీ ఫుడ్ చిప్స్, కుర్కురేలు తీసుకోవడం వల్ల పిల్లలకు రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, మూత్ర పిండాల, మధుమేహ సమస్యలు, అధిక బరువు, పోషకాహార లోపాలు వస్తాయని వివరించారు. అంగన్వాడీ కార్యకర్త విజయకుమారి, ఏఎన్ఎం గాయత్రి, ఆశ కార్యకర్త మాధవి, స్కూలు టీచరు చిట్టెమ్మ, తల్లుల పిల్లలు పాల్గొన్నారు.

8వ పోషణ పక్షోత్సవాలు

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: పోషణ పక్షోత్సవం ఏప్రిల్ 9 నుంచి 23వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు పిల్లల ఆరోగ్య కరమైన ఎదుగుదలకు నిర్వహించడం జరుగు తుందని, జీవితపు మొదటి ఆరు సంవత్సరాల పిల్లల మెదడును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం చాలా ముఖ్యమని ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎం.అనిత తెలియజేశారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు శాంతి, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

కేకేసీలో ప్రపంచ హోమియోపతి దినోత్సవ వేడుకలు

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 10 ప్రభాత వార్త: ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకుని కేకేసీ హోమియోపతికి మెడికల్ కాలేజీ, ఆస్పత్రి పుత్తూరులో వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో సృజనాత్మకత, అవగాహన, హోమియోపతి పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఆన్లైన్ ఎలోక్యూషన్ పోటీలు, ఆన్లైన్ వ్యాసరచన పోటీలు, ఆన్లైన్ రీల్స్ పోటీలునిర్వహించారు. ఈ శిబిరంలో 3 వేలు విలువైన రక్త పరీక్షలు, వైద్య సలహాలు, మందులను పూర్తిగా ఉచితంగా అందించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కుప్పయ్యశెట్టి, వైస్ చైర్మన్ నరసింహారావు, అడ్వయిజర్ హరినాథ్శెట్టి,ప్రిన్సిపాల్ శరవణన్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతి రుయా ఆసుపత్రిలో...ఓపి వేళల్లో మార్పు

తిరుపతి హెల్త్,ఏప్రిల్ 10ప్రభాతవార్త: నిరుపేద రోగులకు,బాధితులకు మెరుగైన వైద్యసేవలందిస్తున్న రామ్నారాయణ రుయా ఆస్పత్రిలో ఓపి వేళలు మార్పు చేస్తూ ఆస్పత్రి అధికారులు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాల పరిధిలో రోడ్డుప్రమాదాలు జరిగినా, అత్యవసర కేసులు తిరుపతి రూయా ఆస్పత్రికి వస్తున్నాయి. ఎండ తీవ్రత పెరగడంతో ఓపి వేళలను ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఓపిలు తీసుకొని వైద్య సేవలు పొందవచ్చని రుయా ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

ఏపీ మోడల్ పాఠశాలల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు

తిరుపతి విద్య, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలోని ఐదు ఏపీ మోడల్ పాఠశాలల్లో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షను ఈ నెల 12వ తేదీ (12042026) నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కె.వి.ఎన్. కుమార్ తెలిపారు. పరీక్ష ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతుందని వెల్లడించారు.ఈ పరీక్ష నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచినట్లు తెలిపారు. పరీక్షను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు డీఈఓ స్పష్టం చేశారు.ఈ ప్రవేశ పరీక్షలకు మొత్తం 751 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు.

లక్ష్యంతో ముందుకు.. విజయమే గమ్యం
-ఘనంగా ఎస్.జిఎస్ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవం

తిరుపతి విద్య ఏప్రిల్ 10 ప్రభాతవార్త: శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల 57వ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థులకు ప్రేరణ, మార్గదర్శకత కలిగించే సందేశాలతో సాగాయి. కార్యక్రమం మొత్తం వె ా టి వే ష న్ తో నిండిపోయి విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ముఖ్య అతిథి డా. జే. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన విద్యార్థి దశ నుంచే స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విజయం ఒక్కరోజులో రాదని, నిరంతర కృషి ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు.ప్రత్యేక అతిథి, అంతర్జాతీయ మిమిక్రీ ఆర్టిస్ట్ మేజీషియన్ డా. డి. విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. సత్యనారాయణ విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, విలువలతో ముందుకు సాగాలని సందేశం అందించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. మాదన్న కూడా విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు చేశారు.వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయడం ద్వారా విద్యార్థుల్లో పోటీ భావన, ఆత్మవిశ్వాసం పెంపొందించారు. ఈ వేడుక విద్యార్థుల్లో లక్ష్యసాధనపై నూతన స్ఫూర్తిని నింపింది

15న జాబ్మేళ



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా బారీ ఎత్తున సామాజిక కార్యక్రమాలను నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి శుక్రవారం తెలిపారు.ఈ నేపధ్యంలో నిరుద్యోగ యువతి యువకులకు ఉ పాధికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.భారీ జాబ్మేళను ఏర్పాటు చేసామన్నారు. 70కి పైగా స్థానిక నేషనల్ కంపెనీల భాగస్వామ్యంతో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగవకాశాలను కల్పించనున్నట్లు ఆయన వివరించారు. 10 నుంచి పిజి వరకు చదువుకున్న యువతీ యువకులకు మహదవకాశం అన్నారు. స్కిట్ కళాశాల వేదికగా ఉదయం 9గంటల నుంచి ప్రారంభం అవుతుందని సుధీర్రెడ్డి వివరించారు.కాగా అదే రోజు టిడ్కొఇళ్ళను నిరుపేదలకు గోపాలకృష్ణారెడ్డి అందించిన టోకెన్ల మేరకు గృహాలను అప్పగిస్తామని వివరించారు. 1684 మంది లబ్దిదారులకు ఇళ్ళను అందిస్తామని వివరించారు.

రూ.44లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

తిరుపతిరూరల్, ఏప్రిల్10 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా... ముందస్తుగా ఎంపిపి జడ్పి నిధులు కోరిన విషయం తెల్సిందే. మండలంలో నీటి సమస్య తలెత్తకుండా రూ.44లక్షల జడ్పి నిధులు మంజూరైనట్లు ఎంపిపి మాధవరెడ్డి తెలిపారు. ఈ నిధులతో మండలంలోని నీటి సమస్యలు నివారించడంతో పాటు గ్రామీణ మౌళిక వసతులను మెరుగుపరచడం లక్ష్యంగా అభివృద్ది పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జడ్పి చైర్మెన్ ఆదేశాల మేరకు సిఇవో రవికుమార్ నాయుడు రూ.44లక్షల రుపాయాల నిధులు మంజూరు చేసినట్లు ఎంపిపి తెలిపారు. ఈ నిధులతో నీటి సమస్యతో పాటు సిసి రోడ్డులు, పైప్లైన్ ఏర్పాటు, స్మశాన వాటికకు బోరువేల్ తదితర సమస్యలను పరిష్కరించనున్నారు.

12న యుపిఎస్సి పరీక్షలు పగడ్బందీగా నిర్వహణ

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : ఈ నెల 12 న జరగనున్న యూపీఎస్సీ సంయుక్త రక్షణ సేవల పరీక్ష (i), 2026, జాతీయ రక్షణ అకాడమీ అండ్ నావల్ అకాడమీ పరీక్ష, 2026 నిర్వహణ కు పగడ్బందీ గా ఏర్పాట్లు చేయడమైనదని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలియజేసారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు యూపీఎస్సీ సంయుక్త రక్షణ సేవల పరీక్ష (i), 2026, జాతీయ రక్షణ అకాడమీ !! నావల్ అకాడమీ పరీక్ష, 2026 పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు లైజనింగ్ అధికారులు సంబందిత ఆదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తము 4 పరీక్ష కేంద్రాలలో 1535 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, తాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని యువకుడు మృతి

చంద్రగిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొట్టుకున్న ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన దుర్ఘటన గురువారం రాత్రి ఇందిరమ్మ కాలనీ సమీపంలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల మేరకు.. నాగలచెరువుకు చెందిన నదీన్కుమార్ (25) తన ద్విచక్ర వాహనంపై తిరుపతికి బయలుదేరాడు. ఇందిరమ్మ కాలనీకి చెందిన ఆలీభాషా, విష్ణు ద్విచక్ర వాహనంపై చంద్రగిరి నుండి ఇంటికి వెళుతున్నారు. ఇందిరమ్మ కాలనీ సమీపంలో, హైవేకి చేరువలో వేగంగా వస్తున్న ఇద్దరూ రెండు ద్విచక్ర వాహనాలను అదుపు చేయలేక ఢీ కొట్టుకున్నారు. ఈ ప్రమాదంలో నవీన్కుమార్ తీవ్రగాయాలపాలయ్యాడు. తిరుపతి రుయాలో వైద్య చికిత్సలు పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఆలీభాషా,విష్ణు స్వల్పగాయాలుకావడంతోకోలుకున్నారు.పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నీటిని సంరక్షణకే ప్రాధాన్యత: ఎంపీడీవో

సత్యవేడు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: నీటిని సంరక్షించుకోవడానికి ప్రభుత్వం వంద రోజుల కార్యాచరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నీటి భద్రత సాగునీటిసంఘాల బాధ్యతపై ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సాగునీటి సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో జలహారతి కార్యాచరణనఉ చేపట్టడం జరిగిందన్నారు. జలమే సంపద దాన్ని ఎంత పొదుపుగా వినియోగించుకుంటే అంతసంపద సృష్టించవచ్చని అన్నారు. ముఖ్యంగా జలధర కార్యక్రమంలో పరిగెత్తే నీటిని నిలబెట్టాలని, నిలబడిన నీటిని నిల్వ చేయాలి, నిలబడిన నీటిని జలాశయంలో చేరేందుకు ప్రయత్నించాలన్నారు. గతంలో నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్లు, తుంపరసేద్యం, సూక్ష్మ సేద్యం లాంటి అనేక ప్రయత్నాలు చేసి ముందుకు వెళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పైగా ఎన్టీఆర్ జలసిరి ద్వారా ట్రెంచ్లు, నీరు చెట్టు, నీరు-మీరు, నీరు ప్రగతి వంటి అనేక కార్యక్రమాలుచేపట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఎంఈవో రవి మాట్లాడుతూ భూగర్భ జలాలు రాను రాను అడుగంటుతున్న విషయాన్ని ప్రస్తావించారు. ఇరిగేషన్ ఏఈ మురళీమోహన్ మాట్లాడుతూ మండలంలో 13 చెరువులకు ఆయకట్టు బూములు ఉందన్నారు. ప్రధానంగా జలాధర పథకంలో చెరువుల్లో పూడికతీత, ఒరువ కాలువ, కలుజు కాలువలు, తూము కాల్వలతో పూడికతీత పనులు గుర్తించాలన్నారు. ఇందుకు ఆయా అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ సెక్రటరీలు, సాగునీటి సంఘాలఅధ్యక్షులతో సమన్వయం చేసుకుని ఏప్రిల్ 13వ తేదీ లోపు ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. ప్రతిపాదనలు ఏప్రిల్ 15కు జిల్లా అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. దీనిపై త్వరితగతిన ప్రతిపాదన సిద్ధం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటుదని ఆయన హెచ్చరించారు. సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో షణ్ముగం, మండల పరిషత్ పరిపాలనాధికారి త్రివిక్రమరావు, సత్యవేడు పంచాయతీ సెక్రటరీ ముని రవికుమార్, సాగునీటి సంఘాల అధ్యక్షులు వెంకటేశులు, శివానందం, గోవిందరాజు, పార్థసారథి, జయరాంరెడ్డి, మునిరత్నం, రాణెమ్మ, చంద్రయ్య, అల్లాస్వామి, పలువురు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

104 సేవలను సద్వినియోగం చేసుకోండి

వడమాలపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: 104 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వడమాలపేట కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పురుషోత్తంరెడ్డి కోరారు. శుక్రవారం వడమాలపేట మండలం బట్టికండ్రిగ గ్రామంలో 104 వాహనం ద్వారా డాక్టర్ సందీప్ రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 104 వాహనం ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు నెలలో ఒక రోజు వెళ్లి పేద ప్రజలకు వైద్యం, మందులు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ మురళి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఆరుగురు విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

కేవీబీ పురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

కేవీబీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటి విద్యా సంస్థకు గుర్తింపు తెచ్చారని ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కన్నారు. హైదరాబాద్లోని హిందీ సేవా సదన్ మహా విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి విశిష్ట హిందీ ప్రతిభ రత్న అవార్డు 2025 కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం ఈ విద్యార్థులను అభినందించి, శాలువలతో ఘనంగా సన్మానించారు. 7వ తరగతి చదువుతున్న ఎన్.వైష్ణవి, డి.కీర్తి, 9వ తరగతి విద్యార్థినులు డి.కీర్తన, జె.లక్ష్మి స్రవంతి, 8వ తరగతి చదువుతున్న కె.ప్రేమలత, 6వ తరగతి చదువుతున్న విద్యార్థి డి.దేవిశ్రీ ప్రసాద్లు ఈ ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. ఈ విద్యార్థులను రాష్ట్ర స్థాయికి సిద్ధం చేసి ఉత్తమ శిక్షణ ఇచ్చిన హిందీ ఉపాధ్యాయురాలు అనితను కూడా ఎమ్మెల్యే ప్రశంసించి సన్మానించారు. కేవీబీ పురంలోని తెలుగుదేశం పార్టీ నాయకుడు పార్దీబన్, ప్రమీల దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిమూలం హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన ఆ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

కేవీబీ పురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ యూటీఎఫ్ రాష్ట్ర సంఘం మేరకు రాష్ట్రంలోని ప్రతి మండలం మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించాలని యూటీఎఫ్ కార్యకర్తలందరికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా యూటీఎఫ్ నాయకులు ప్రియదర్శి హేమభద్రరావు, ప్రధానోపాధ్యాయులుగా ఉన్న కాట్రపల్లి గ్రామంలో ప్రభుత్వ బడులను కాపాడుకుందాం-విద్యార్థుల అభివృద్ధికి దోహదపడతాం అనే కార్యక్రమం కింద తన సహచార ఉపాధ్యాయులు హరికృష్ణతో కలసి ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వ బడులకు ఎన్రోల్మెంట్ తగ్గకుండా, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరే విధంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి బడి వయసు పిల్లలను పాఠశాలలో చేర్పించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

పరిశుభ్రత పాటించని ఆయిల్ గోదాము సీజ్

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పొలిమేరల్లో నిబంధనలు పాటించక ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్వహిస్తున్న ఆయిల్ గోదామును సీజ్ చేసినట్లు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ తెలిపారు.శ్రీకాళహస్తి పట్టణ పరిధిలోని ఎంఎం పుత్తూరు సమీపంలో ఆర్‌డి శ్రీధర్‌కు సంబంధించిన ఆర్‌డి యోగానంద్ ఆయిల్ మిల్ నందు తాను తిరుపతికి చెందిన ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ నెల 7న ఆకస్మిక తనిఖీ నిర్వహించగా శ్రీకాళహస్తి పురపాలకసంఘ నుంచి డిఅండ్‌డిఓ ట్రేడ్ లైసెన్సు,ఆస్తిపన్ను,భవన నిర్మాణం అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. వారు నిర్వహిస్తున్న గోదాము లోపలి భాగంలో పరిశుభ్రత ప్రశ్నార్థకంగా ఉందని బూజు పట్టి అధ్వాన్నంగా ఉందని గుర్తించామన్నారు. ఈ వాతావరణం ప్రజారోగ్యానికి తీవ్ర భంగం కలిగించేలా ఉందని గుర్తించామన్నారు. ఆయిల్ మిల్ యజమానితో 48గంటలులోపు డాక్కుమెంట్స్‌ను సమర్పించాలని ఆదేశించినా వంటనూనె విక్రయ గోదాముకు సంబంధించి ఎటువంటి ట్రేడ్‌లైసెన్సు,ప్రాపర్టి టాక్సు,భవన అప్రూవల్ వంటివి కార్యాలయానికి సమర్పించని కారణంగా శుక్రవారం అయిల్‌మిల్‌నుసీజ్ చేసామని అయిల్ ట్రాన్స్‌పోర్ట్ కాకుండా పరిసర ప్రాంతాలను సీజ్ చేసినట్లు వివరించారు. అయితే గృహానికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోలేదని కమిషనర్ భవాని ప్రసాద్ వివరించారు.

స్కేటింగ్ చాంపియన్ పోటీల్లో రత్నం విద్యార్థి ప్రతిభ

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తికి చెందిన చిన్నారులు చదువుల్లోనే కాకుండా ఆట పాటల్లో కూడా తమ ప్రతిభను చూపుతున్నారు.ఈ నేపథ్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో శ్రీకాళహస్తిలోని రత్నం పాఠశాల విద్యార్థి తమ ప్రతిభను చూపి అవార్డులను సాధించారు. ఉమ్మడి చిత్తూరుజిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ 100 మీటర్ల పోటీల్లో సిల్వర్ మెడల్‌తో పాటు 200,500మీటర్ల పోటీల్లో కాంస్య మెడల్స్‌ను సాధించారు. కమలేష్ శ్రద్ధ పట్టుదలను పలువురు ప్రశంసించారు.

షర్మిలారెడ్డి పాదయాత్రలో శ్రీకాళహస్తి నాయకులు

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

జాతీయ ఉపాధి హామి పథకం కొనసాగించాలని అనంతపురంలో సిపిఐ జరుపుతున్న పాదయాత్రలో పాల్గొన్న పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డితో పాటు శ్రీకాళహస్తికి చెందిన కాంగ్రెస్ ఇన్‌చార్జి దామోదర్‌రెడ్డితో పాటు పలువురు ఎల్గొన్నారు.అనంతపురంలో శుక్రవారం సిపిఐ సారధ్యంలో పాదయాత్ర చేపట్టారు.ఈ పాదయాత్రకు షర్మిలారెడ్డి హాజరయ్యారు.

ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం..

తొట్టంబేడు ఏప్రిల్ 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ తొట్టంబేడు మండల పరిధిలోని బసవయ్య పాలెం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ పక్వాడా కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి ఐసిడిఎస్ సీడీపీఓ శాంతి దుర్గ ఆదేశాల మేరకు నిర్వహించామని,ఈ కార్యక్ర మానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మారియమ్మ అంగన్వాడి ఉపాధ్యాయురాలు రేవతి హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఈ పోషణ పక్వాడా కార్యక్రమం ప్రధాన ఉద్దేశం పిల్లలలో సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడం, ముఖ్యంగా వారి మానసిక, శారీరక ఎదుగుదలపై అవగాహన పెంపొందించడం అన్నారు.ఈ కార్యక్రమం ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించబడుతుందన్నారు. ఉపాధ్యాయులు సుమలత, చైతన్య, నాగరాజు, అంగన్‌వాడి సహాయకురాలు రాణి, గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా మన ఊరు మన జెండా కార్యక్రమం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో మన ఊరు మన జెండ్హా కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి విఎంసి సర్కిల్ వద్ద బిజెపి నాయకులు లోకేష్ యాదవ్,రాజ,యతీష్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బిజెపి నాయకులకు కార్యకర్తలకు సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పార్టీ బలపాటుకు కార్యకర్తలు కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. దేశాభివృద్ధి, రాష్ట్ర ప్రగతిలో బిజెపి కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కూడా పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శివయ్య సేవలో జవహర్ పూజలు

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం ఎస్‌సి కమిషన్ చైర్మెన్ కెయస్ జవహర్ పూజలు జరిపించుకున్నారు. ఆయన ఆలయానికి రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఇఒ బికె వెంకటేశులు, ప్రోటోకాల్ ఎఇఒ మోహన్, ఎపిఆర్‌ఒ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల అంతరాలయం దర్శనం చేసుకున్నారు. వారికి ఏర్పాట్లును ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్సెపెక్టర్ వెంకటస్వామి, సుదర్శనంలు పర్యవేక్షించారు. దర్శనానంతరం వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి ఇఒ వెంకటేశులు స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు.

రాయలసీమ ప్రాంతంపై వైఎస్ జగన్‌కు ప్రేమ పుట్టుకురావడం.. హాస్యాస్పదం..

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



గత ఐదు సంవత్సరాల పాలనలో పరిపాలనను గాలికి వదిలి, ఇప్పుడు ఉన్నఫలంగా రాయలసీమ ప్రాంతంపై వైఎస్ జగన్‌కు ఉన్నట్లుండి ప్రేమపుట్టుకురావడం హాస్యాస్పదంగా వుంది అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాయలసీమ పేరు చెబితే వైసిపి నేతలను రాళ్ళతో కొట్టాలని పిలుపునిచ్చారు.టిడిపి పార్టీ ఆవిర్భావం నుంచే రాయలసీమను అభివృద్ధి చేస్తూ వచ్చామని,ఐదేళ్ళ వైసిపి హయాంలో రాయలసీమకు ఏం చేశారో వైఎస్ జగన్ చెప్పగలడా? అంటూ సవాల్ విసిరారు. రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. శాసనసభ్యుడిగా పులివెందులకు ఒక్క సారైనా జగన్ సాగునీరు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. పులివెందులకు ఏమీ చేయలేని జగన్, రాయలసీమకు ఏ మాత్రం చేసాడో ప్రజలందరికీ తెలుసునన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఉన్నట్లుండి జగన్ కు ప్రేమ ఎందుకు పుట్టుకొచ్చిందని ప్రశ్నించారు. ఎత్తిపోతల పథకంపై ఎన్ జిటికి వైఎస్ జగన్ ఎందుకు లేఖ రాయలేదని అయన సూటిగా ప్రశ్నించారు. ఈ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రాగల ఆనంద గౌడ్,కడప బిసిఎంఎస్ చైర్మన్ వై. జయప్రకాష్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రామ్మోహన్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి మరువలేని మహనీయుడు ఎన్టీఆర్

- ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: తెలుగుజాతి ఉండేదాకా మరువలేని మహనీయుడు దివంగత ఎన్టీఆర్ అని ప్రభుత్వవిప్, కడ పిసి చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సిద్ధప్పనూరు గ్రామంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడారు. 1983లో తెదేపా స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలో వచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. కూడు,గూడు, గుడ్డ నినాదాన్ని అమలు చేశారన్నారు. 2రూ.లకే కిలోబియ్యంను, పేదలకు జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు అందించారన్నారు. ఆయన స్ఫూర్తితోనే ప్రస్తుత సిఎం చంద్రబాబునాయుడు కూడా సంక్షేమ రథసారథి అయ్యారన్నారు. కార్యక్రమాల్లో టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారా ం, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్,ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, రెస్కోచైర్మన్ ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం,కడ సభ్యుడు రామచంద్ర, ఏరియా ఆస్పత్రి వైస్‌చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్,క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు హైదర్ వలీ, శ్రీనివాసులు, మాజీ ఎంఎంసి చైర్మన్ సత్యేంద్రశేఖర్, కార్పోరేషన్ డైరెక్టర్ వేణు, నేతలు విభూషణ్, సంజీవరాజులు, రాజా, మోహన్, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజ్ పాల్గొన్నారు.

సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డిఎస్పీ పార్థసారథి

గుడుపల్లె, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ పార్థసారథి సూచించారు. శుక్రవారం గుడుపల్లెలో గ్రేసీ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ రోడ్డు భద్రత నియమాలు, బాలికలు, మహిళల సంరక్షణ, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. అలాగే మత్తుపదార్థాలు వాడితే కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కొండపై దేవుళ్ళకు దక్కని సుప్రభాత సేవలు

-అనుబంధ ఆలయాల పర్యవేక్షణ దైవాదీనం

-ఆలయ గర్భగుడిలో మొదటి పూజ-కొండపై వెలసిన కన్నప్పను పట్టించుకోరా?

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తీశ్వరునికి భక్తులు ఎనలేని కానుకలను ఆర్థిక వనరు ను సమర్పిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయంలో రాహు కేతుదోష నివారణ పూజలతో వాయులింగేశ్వరుడు కోటీశ్వరుడయ్యాడు. అయితే శ్రీకాళహస్తికి ఓ ప్రత్యేక సంప్రదాయం పరివార దేవతలున్నారు. దక్షిణ కైలాసంగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి చుట్టూ సుమారు22 కిలో మీటర్ల దూరంలో వెలసిన కైలాసగిరుల్లో ముక్కోటి దేవతలు వెలసి ఉన్నారు.అయితే ఈ ఆలయాల ఆలనా పాలన పట్టించుకునే దిక్కులేదు.ధూప, దీప నైవేద్యాలకు దేవస్థానం ఫల సరకులు కొనుగోలు చేస్తున్నారు. అనుబంధ ఆలయాల్లో పూజలు నిర్వహించుటకు అర్చకులను నియమిస్తున్నారు. వారు విధులకు సక్రమంగా హాజరౌతున్నారా? లేదా అనే పర్యవేక్షించే వారు కరువయ్యారు.ముఖ్యంగా ఆలయానికి తూర్పున కొండపై వెలసిన భక్త కన్నప్పకు సుప్రభాత సేవలు అందటం లేదని భక్తులు వాపోతున్నారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో రాహుకేతు రాబడిపై కన్ను తప్ప మిగిలిన ఆలయాల పర్యవేక్షణ ప్రశ్నార్థకంగా మారింది.)

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు కొందరు నియమనిష్టలతో అనుబంధ ఆలయాల్లో వెలసిన దేవుళ్లను దర్శించుకొని పూజలు జరిపించుకోవటం ఆనవాయితి.అయితే ఇక్కడ నిర్లక్ష్యంతో భక్తులు తీవ్ర మనోవేదనకు గురౌతున్నారు. తమ బాధలను మీడియాకు విన్నవిస్తున్నారు.ఆలయానికి పక్కనే ఉన్న పంచముఖేశ్వరుడు, భక్తకన్నప్ప, మణికంఠేశ్వరాలయం, భరద్వాజేశ్వ రాలయంలలో కూడా పూజారులు ఉదయం హాజరై పూజలు సక్రమంగా చేయటం లేదంటే పర్యవేక్షణ ఎలా ఉందో అర్థమౌతుంది. చిన్న ఆలయాల పర్యవేక్షణకుఒ గుమాస్తా, పర్యవేక్షణాధికారి ఉన్నారు.ఆలయ ఆవరణలోని ఆలయాల తలుపులు వేకువ జామున తెరచుకోవటం లేదంటే ఈ అధికారులు ఏం చేస్తున్నట్లు అని వాపోతున్నారు.

భక్తకన్నప్ప కు నిత్యపూజలూ కరువేనా?

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న అపచారాలకు సంబంధించి కాకినాడ స్వయంభువు భోగిగణపతి పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు ఇక్కడ జరుగుతున్న అపచారం గురించి గురువారం తీవ్ర మనోవేదన వ్యక్తం చేసారు.అంతేకాదు వారు ప్రభుత్వానికి లేఖ రాసినట్లు కూడా తెలిపారు. కొండపై వెలసిన భక్త కన్నప్పకు సుప్రభాత వేళల్లో 'నిత్య తొలిపూజలుజరగటం లేదని' తమ ఆవేదనను ఆలయ అధికారుల నిర్లక్ష్యాన్ని వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తుంటే అధికారులు నిర్లక్ష్యంతో 'అపచారం' మూట కట్టుకుంటున్నారని ధ్వజమెత్తారు.రమణ రాజు దంపతులు గురువారం శ్రీకాళహస్తికి వచ్చినట్లు వేకువ జామున శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న తరువాత కొండమిద వెలసిన భక్త కన్నప్ప ఆలయానికి వెళ్ళామని వివరించారు.అక్కడ ఆలయం తలుపుతు తెరవలేదని అంతేకాక ఇక్కడ పరిశుభ్రత కూడా లేకపోవటం గుర్తించామని తెలిపారు.అయితే ఇక్కడ విచారిస్తే ప్రతిరోజూ ఉదయం 8గంటల తరువాత 10గంటల తరువాత మూసివేస్తున్నారని అలాగే సాయంత్రం తమ ఇష్టారాజ్యంగా తెలరవటం మూయటం జరుగుతుందని తెలుసుకున్నామన్నారు. తాను 2023 నుంచి ఇక్కడకు వస్తున్నామని వివరించారు.గురువారం ఉదయం 10గంటల వరకు భక్తకన్నప్ప ఆలయ తలుపులు తెరవలేదని ఆరోపించారు. స్వామి గర్భగుడిలో కన్నప్ప విగ్రహం ఉండటంతో మమ అంటూ పూజలు జరిపి చేతులు దులుపుకోవటం సరికాదన్నారు.కొండపై జరుగుతున్న అపచారాన్ని గుర్తించిన భక్తులు లెంపలేసుకుంటున్నారని వివరించారు.ఈ మేరకు తాము ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డెప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌లకు లేఖలు రాసినట్లు తెలిపారు. మొదటి పూజలు కొండపై వెలసిన కన్నప్పకు జరిగిన తరువాతనే వాయులింగేశ్వరునికి అభిషేకం నిర్వహించటం శాస్త్ర సంప్రదాయం అని ఆయన పేర్కొన్నారు.ఈ సంప్రదాయాలను పాటించాల్సిన అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు.సంప్రదాయాలను పాటించకుంటే లోక కళ్యాణం బదులు అరిష్టం అని వివరించారు.

అందం,సంపద శాశ్వతం కాదు...మరణం తథ్యం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: సృష్టిలో నేడు మహిళల అ ందానికి మగవాని సంపాదనకు ప్రధాన్యత ఇస్తున్నారని అవి రెండు శాశ్వతం కాదని పుట్టిన ప్రతి జీవికి మరణం తప్పదనే జీవితసత్యాన్ని తెలుసుకొని నడుచుకోవాలని హైదరాబాదుకు చెందిన మత గురువు మౌలాన ముజాహిద్ సూచించారు. శుక్రవారం ఉదయం ఈద్‌గాహ్‌లోని మసీదులోనూ,ఖుబామసీదు, మహిళల మదరసాలోనూ, మధ్యాహ్నం జామియా మస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల తరువాత ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు మనం వైవాహిక జీవితానికి వివాహాలకు సంబంధించి మహిళ అందంగా ఉండాలని మగవాని సంపాదనను చూస్తామని అయితే అవి రెండు శాశ్వతం కాదన్నారు. మనిషికి భార్య పిల్లలు ఎంత వరమో అంతే శాపం అన్నారు. మనకు అనూకూలంగా ఉండే భార్యబిడ్డలు వరమో అలాగే వారు ఇహలోక సుఖాలకు అలవాటు పడితే మనకు నరకమే అన్నారు.నేడు మన అంతరాత్మ మనల్ని ప్రపంచం అనే 'మాయ మోజులో' పాతాళానికి తొక్కబడుతుందనే సత్యాన్ని గుర్తించాలన్నారు.ఒక్క నమాజు సమయాల్లోనే కాకుండా తీరిక సమయాల్లోనూ, నడుస్తూ, వ్యాపారం చేసుకుంటూ,కూర్చొంటూ దైవధ్యానం చేయాలన్నారు. మనల్ని సృష్టించిన అల్లాహ్ నామస్మరణతోనే మనకు స్వర్గం ప్రాప్తిస్తుందనే సత్యాన్ని విస్మరించరాదన్నారు.

శివయ్య సేవలో పరిటాల

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: వాయులింగేశ్వరుని సన్నిధిలో శుక్రవారం మాజీ మంత్రి, ప్రస్తుత

శాసనసభ్యురాలు పరిటాల సునీత కుటుంబసమేతంగా పూజలు జరిపించుకున్నారు.వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ బికె వెంకటేశులు, ఎఇఒ మోహన్, ఎపిఆర్‌ఒ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. స్వాగతం చెప్పిన వారిలో ఇఒ బికె వెంకటేశులు,ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు గుర్రప్పశెట్టి, గోపినాథ్, లక్ష్మమ్మ, ప్రత్యేకాహ్వానితులు శైలజ తెలుగుదేశంపార్టీకి చెందిన టౌన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్ బాలుడిల్లిబాబు ఇతర నాయకులు హాజరయ్యారు.

తిరుపతి డివిజన్

మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చ

- మూగజీవాలకు నీటి కొరత లేకుండా చూడాలి: ఎంపీడీవో

పాకాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: పాకాల మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం ఎంపీడీవో వాసుదేవరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని మండల అభివృద్ధి, వేసవి కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో వేసవి దృష్ట్యా మండలంలోని మూగజీవాలకు నీటి ఎద్దడి కలగకుండా చూడాలని ఎంపీడీవో ఆదేశించారు. ఉపాధి హామీ నిధులతో నిర్మించిన నీటి తొట్టెలను నిరంతరం నింపుతూ ఉండాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎండ తీవ్రత వల్ల విద్యార్థులు ఈతకు వెళ్లే ప్రమాదం ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను అరికట్టాలని అధికారులను కోరారు. అలాగే మండలంలో ప్రధాన కూడళ్లు, పాఠశాలల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు రాయితీపై సోలార్ పలకలను అందిస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మొదటి విడతగా సుమారు 2000 గృహాలకు ఈ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జల హారతి పథకం ద్వారా ఉపాధి హామీ నిధులను వినియోగించి చెరువులు, కాలువలు, సప్లై ఛానళ్ల పూడికతీత పనులు చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతామని అధికారులు తెలిపారు. ఆరోగ్య శాఖ ప్రతినిధులు మాట్లాడుతూ మండలంలో 14 ఏళ్లు నిండిన బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. పరీక్షల అనంతరం విద్యార్థినులందరికీ వంద శాతం టీకాలు అందజేస్తామన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో మండలంలో భారీగా ఓవర్ హెడ్ ట్యాంకులు మంజూరయ్యాయని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్

పాకాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అకడమిక్ ఆడిట్ జరిగింది. ఉన్నత విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి బాలుర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ గంగారం, కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ మాధవి ఆడిట్ అధికారులుగా వ్యవహరించారు. 2025 -26 విద్యా సంవత్సరానికి సంబంధించిన కళాశాల రికార్డులు, వివిధ విభాగాల, అధ్యాపకుల రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొన్ని సూచనలు చేశారు. కంప్యూటర్ ల్యాబ్స్ గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్స్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ వి రమేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మాశిలామని, అకడమిక్ కోఆర్డినేటర్ ఈశ్వరబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

- ఆటో డ్రైవర్లకు సీఐ, ఎస్ఐ సూచనలు

పులిచెర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: పులిచెర్ల మండలానికి చెందిన ఆటో డ్రైవర్లకు శుక్రవారం కల్లూరు పోలీసు స్టేషన్‌లో రోడ్డు భద్రతపై ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ జయరామయ్య, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొని డ్రైవర్లకు రహదారి నిబంధనలు, ప్రయాణికుల భద్రత, అతివేగం వల్ల జరిగే ప్రమాదాలు, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నియమాల పాటింపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణ భద్రత ప్రతి డ్రైవర్ బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో పులిచెర్ల మండలానికి చెందిన పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నిధుల ఖర్చు విషయమై మాజీ సర్పంచ్‌పై ఫిర్యాదు

పులిచెర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మండలం రాయవారి పల్లి గ్రామపంచా యతీ నిధుల ఖర్చులపై శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో చిత్తూరు డివిజన్ పంచాయతీ అభివృద్ధి అధికారి రవికుమార్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపం చాయతీ నిధులు ఖర్చులపై. ఫిర్యాదులు రావడంతో వాస్తవ విషయాల కోసం. డిడివో రవికుమార్ పంచాయతీ కార్యాల యానికి చేరుకుని. మాజీ సర్పంచ్ మునిరత్నం ఫిర్యాదుదారులతో వేరువేరుగా మాట్లాడి రికార్డులను నమోదు చేశారు. తొలుత మాజీ సర్పంచ్ మునిరత్నం. నిధులు ఖర్చులపై వివరణ అడిగారు మాజీ సర్పంచ్ మునిరత్నం వివరణ ఇస్తూ పంచాయతీలో మంచి నీటి బోర్ల మరమ్మతులు, పారిశుద్ధ్య చర్యలు, మౌలిక వసతుల కోసం. నిధులు ఖర్చు పెట్టానన్నారు. ఇలా డిడిఒ రవికుమార్ మాజీ సర్పంచ్ ఫిర్యాదు దారుల దగ్గర నుంచి వివరణ తీసుకొని రికార్డు చేశారు. మాజీ సర్పంచ్ మునిరత్నం. వివరణ ఇచ్చిన సమయంలో అక్కడ డిప్యూటీ ఎంపీడీవో హరికుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారి దినేష్ ఉన్నారు. డిడిఒ రవికుమార్, మాజీ సర్పంచ్ చెప్పిన చేసిన పనుల గురించి పంచాయతీ అభివృద్ధి అధికారి దినేష్‌ను అడగగా, పనులు చేశారంటూ చెప్పారు. చివరలో డిడిఒ రవికుమార్ ఏం చెప్పారంటే, పంచాయతీ నిధుల ఖర్చులపై అటు మాజీ సర్పంచ్ ఇటు ఫిర్యాదు దారుల నుంచి వివరణ తీసుకుని రికార్డు నమోదు చేశారు. వివరాలను పై అధికారులకు పంపుతాము పై అధికారుల సూచనలు మేరకు తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు.

శెట్టిపల్లి భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

మొత్తం 2000 మంది లబ్ధిదారులకు రెండు సెంట్లు చొప్పున రిజిస్ట్రేషన్ మొదటి రోజు 150 మందికి మిగతా అంచులంచెలుగా రిజిస్ట్రేషన్ సీఎం చేతుల మీదుగా ఇంటి పట్టాలు అందజే లబ్ధిదారులకు శుభవార్త తెలిపిన డాలర్ దివాకర్ రెడ్డి

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి భూముల సమస్య ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది.శెట్టిపల్లి భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కావడంతో ఆ ప్రాంత వాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొన్న తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో తుడా వైస్ ఛైర్మన్ ఆర్ గోవింద రావు,తిరుపతి అర్బన్ జిల్లా రిజిస్ట్రార్ శ్రీరామ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శెట్టిపల్లి గ్రామస్తులు, రైతులు మాట్లాడుతూ, తమ చిరకాల వాంఛను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి మరియు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా ఈ ప్రక్రియను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి, జాయింట్ కలెక్టర్ తుడా వైస్ ఛైర్మన్ ఆర్. గోవింద రావు కి గ్రామస్తులు ఘనంగా కృతజ్ఞతలు తెలియజేశారు... ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 4050 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి భూముల సమస్యకు నేటితో పరిష్కారం లభించింది.తుడా ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ఈ సమస్యను పరిష్కరిస్తానన్న మాటను నిలబెట్టుకోవడం చాలా సంతోషంగా ఉంది.తిరుపతి టౌన్, రూరల్, రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాల యాల్లో ఉదయం 8 గంటల నుంచే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఎటువంటి అవకత వకలు లేకుండా, పారదర్శకంగా మొత్తం మీద రెండువేల మంది లబ్ధిదారులకు హక్కు పత్రాలు అందజేస్తున్నామని తెలియజేశారు. మొదటి ఫేస్‌లో 150 మందికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమై అయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ చొరవతో, అధికారులు పురపా లక శాఖ,రెవెన్యూ మంత్రులు, కలెక్టర్ తుడా వైస్ ఛైర్మన్ తుడా అధికారుల సమన్వయం తోనే ఈ ప్రక్రియను ఒక కొలిక్కి వచ్చిందని తెలిపారు. లబ్ధిదారులపై ఆర్థిక భారం పడకుండా ఉండాలని, సుమారు 16 కోట్ల రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజును ప్రభుత్వమే భరిస్తోంది. ఈ కార్యక్రమంలో అర్బన్ రిజిస్ట్రార్ నీరజ,తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు, సీపిఓ దేవికుమారి,ఎస్ ఈ రవీంద్రయ్య, అర్బన్ తహసి ల్దార్ సురేష్ బాబు,జేపిఓ వాసుదేవ నాయుడు, ఏపీఓలు, తుడా ఉన్నతాధికారులుపాల్గొన్నారు

గాయపడిన బాలుడు మృతి

దొరవారిసత్రం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

టపాయిండ్లు గ్రామ పరిధిలోని వైఎస్ జగన్నన కాలనీకి చెందిన మునిరాజులు, సుప్రియ దంపతుల ఇద్దరి పిల్లల స్నానం కోసం కాచిన నీళ్లను బాత్రూమ్‌లోని బక్కెట్‌లో ఉంచగా రెండోవ కుమారుడైన హితేశ్వర్ ఆడుకుంటూ వెళ్లి బక్కెట్‌లో ప్రమాదశాత్తు పడిపోయి శరీరం అంతా కాలిపోయిన ఘటన గత నెల 13వ తేదీన చోటు చేసుకుంది. గాయపడిన బాలుడును చికిత్స నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా బాలుడు పరిస్థితి ఆందోళకరంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. అక్కడ కూడా బాలుడు ఆరోగ్య పరిస్థితి అదుపులోకి రాకపోడంతో చెన్నైలోని కేఎంసీ ఆస్పత్రికి గత నెల 26వ తేదీన తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న బాలుడు పరిస్థితి గురువారం విషమంగా మారడంతో రాత్రి మృతి చెందాడు. బాలుడు తల్లిదండ్రులు శుక్రవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.